జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 30 ఏప్రిల్ 2025 | సంపుటి: 17 | సంచిక: 53 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

**రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం**

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో

మిగతా1 2లో..

## నేడు విజయవాడకు సిఎం రేవంత్

**దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు**
**పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్**

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి

మిగతా 2లో..

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

## సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ

- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన
- ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం
- హాజరైన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

- ఇంటిలిజెన్స్ హెచ్చరికలు
- జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు
- అతని వ్యవహార శైలి సెల్ఫీ వీడియోలో రికార్డు
- విచరణకు సమన్లు ఇచ్చిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది. పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం

మిగతా 2లో..

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

**పహల్గామ్ ఘటన.. పరిణామాలపై చర్చ**
**భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్**

న్యూఢిల్లీ,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుసగా

మిగతా 2లో..

# మిస్‌వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**
**చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి**
**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి



జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

**దేశ వ్యతిరేక శక్తులకోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న**
**పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు**
**పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం

మిగతా 2లో..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ**

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు-సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి

మిగతా 2లో..

## తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు**
**మంత్రి సీతక్క వెల్లడి**

వరంగల్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై

మిగతా 2లో..

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీట్వీట్ చేయడం దేనికి సందేశం?
- కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి,

మిగతా 2లో..

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

**కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు**
**ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

- 7నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం
- సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జేఏసీ

హైదరాబాద్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.



## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

**ఇద్దరు నర్సింగ్ విద్యార్థుల దుర్మరణం**

గద్వాల,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. జిల్లా కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఐదుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడని వారిని

మిగతా 12లో..

## ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

**ముగ్గురు కార్మికుల దుర్మరణం**

యాదాద్రి భువనగిరి,ఏప్రిల్29(ప్రజాజ్యోతి): జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరు మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు.

# సంపాదకీయం

## పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్ఛిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

మొదటిపేజీ తరువాయి..

భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

మొదటిపేజీ తరువాయి..

దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

## కాశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

మొదటిపేజీ తరువాయి..

మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. పెహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్ పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా.. కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ



మూడుసార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది.మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్‌లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి. గల్వాన్ ఘర్షణ తర్వాత ఇండియా నిషేధం విధించిన చైనా మెసేజింగ్ యాప్స్‌లో వీచాట్, క్యూక్యూ ఇంటర్నేషనల్ వంటివి ఉన్నాయి.

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

మొదటిపేజీ తరువాయి..

కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

వరంగల్,ఏప్రిల్29(ప్రజాజ్యోతి):
దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర



సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు..హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు అలవాటు- పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్ ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిఎ÷-టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టు-కున్నాడు.. ।ష కమ్యూనిటీ- ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.

# నేడు విజయవాడకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి.. కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# కుభీర్ మండలంలో భూభారతి అవగాహన సదస్సు పాల్గొన్న కలెక్టర్

- భూభారతి అమలుతో భూసమస్యల పరిష్కారం
- కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం అమలుతో సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా లోని కుభీర్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన భూభారతి, ఆర్వోఆర్ చట్టం -2025ను రూపొందించింద న్నారు. ఈ చట్టం అమలుతో ధరణి చట్టం అమలుకు పూర్వం వినియోగంలో ఉన్న సాధాబైనమా ప్రక్రియ వినియోగంలోకి రానుందని, దీంతో ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి చట్టంతో భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. ఈ భూభారతి చట్టం అమలుతో దాదాపు అన్ని భూ సమస్యలకు తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన చట్టం ప్రకారం ప్రజలు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఖచితంగా నిర్ణిత గడువులోగా ఆ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలు తమ భూ సమస్యల దరఖాస్తు లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సదస్సుకు హాజరైన ప్రజలు, రైతుల భూ సమస్యలు విని, పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో నవనీత్, అధికారులు, ప్రజలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అహల్లాద ప్రాంతంలో విధులు నిర్వహించడం అదృష్టం

– బదిలీపై వెళుతూ వీడ్కోలు సమావేశంలో ఖానాపూర్ సివిల్ జడ్జ్ జితిన్ కుమార్ వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** : కాలుష్యంతో నిండిన ఢిల్లీ నగరం నుండి అహల్లాద ప్రాంతమైన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మొట్టమొదటి కోర్టులో మొదటి జడ్జిగా నియమించబడి పనులు నిర్వహించడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఖానాపూర్ కోర్టు సివిల్ జడ్జ్ జితిన్ కుమార్ అన్నారు పచ్చని చెట్లు చల్లని వాతావరణం ఈ ప్రాంత ప్రజల ఆదరణ మర్వరానిదని అన్నారు విధుల్లో బదిలీలు భాగమైన ఇలాంటి ప్రాంతంలో పనిచేసిన అనుభూతి మర్చిపోలేనిదని జడ్జ్ జితిన్ కుమార్ తెలిపారు మంగళవారం ఖానాపూర్ సివిల్ జడ్జ్ జితిన్ కుమార్ బదిలీపై హైదరాబాదు వెళుతున్న సందర్భంగా కోర్ట్ హాల్లో వీడుకోలు సమావేశం ఏర్పాటుచేసి న్యాయవాదులు గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏజిపి ఆసిఫ్ అలీ న్యాయవాదులు వెంకట మహేంద్ర మట్టెర్ శేఖర్ బాషెట్టి శివ వెంకటేష్ కమలాకర్ షబ్బీర్ భాష సలీం ఖాన్ ఖదీర్ నిర్మల్ న్యాయవాదులు నూనె గంగాధర్ శ్యామ్ సుందర్ రెడ్డి సాయి కడార్ల వెంకటేష్ రాజశేఖర్ శర్మ కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గోడప్రతుల ఆవిష్కరణ

**నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం**
**జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్**



**ఖానాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)** : ఖానాపూర్ మండలంలో సత్తనపల్లి బీడీ హెడ్ ఆఫీస్ కార్మికుల తో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో 139 వ మేడే గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలుచేసి దేశంలో ఉన్న 50కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయం.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులు అంబానీ, ఆదాని లకు ప్రజా సంపద కట్టబెట్టెందుకు కార్మిక వ్యతిరేక నాకు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణ శాసనం విధించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను,అన్యాయాన్ని ప్రశ్నిస్తే కార్మికుల్ని నిర్బంధిస్తుంది. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ ఎమర్జెన్సీఎత్తివేసి కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం విరమించుకోవాలని, సుప్రీం కోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. కనీస వేతనము నెలకు 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్స్ తదితర చట్టబద్ధహక్కులు కల్పించాలన్నారు. బీడీ కార్మికులందరికీ ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం జీవన భృతి కనీసం పదివేల రూపాయలు ఇవ్వాలని, బీడీ పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ ప్యాకర్స్ యూనియన్ అధ్యక్షులు సాట్ల భోజన్న, కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి పంబాల రాజేశ్వర్ దాసరి పెద్దన్న ఆత్రం భీమ్రావు శ్రీనివాస్ మడికే శేఖర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ కుర్చీలు అందజేసిన దాత...



**బేజ్జూర్ ఎప్రిల్ 29(ప్రజా జ్యోతి)**: మండలకేంద్రంలోని పోచ్చమ్మతల్లి ఆలయనికి రేండు సిమేంట్ కుర్చీలు. ఇగ్రపు ఇస్తారి జ్ఞాపకార్థం. వారియెక్క కూమారుడు ఇగ్రపు వేంకటేష్. శైలజ దంపతులు అందజేశారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# ఎస్.బి.ఐ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఏజీఎం



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** : గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన బెంబడి సాయికుమార్ ఎస్బిఐ ఖాతా కలిగి ఉండి వెయ్యి రూపాయల ఇన్సూరెన్స్ ను చెల్లించినందుకు గాను ఎస్ బి ఐ బ్యాంకు వారు ఇరవై లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షెట్టిపేట బ్రాంచ్లో ఏజీఎం రితీష్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ నితీష్ కుమార్, లక్షెట్టిపేట బ్యాంక్ మేనేజర్ ఆనంద్ హక్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బంది శివకృష్ణ,సత్యనారాయణ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్**

**జైనూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : ఆదివాసీల ఆరాధ్య దేవతలు కొలువుదీరిన పుణ్యక్షేత్రలో భక్తుల సౌకర్యార్థం మాలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ అన్నారు.మంగళవారం మండలంలోని పోచంలొద్ది గ్రామ పంచాయతీ పరిధిలో గల దేవుగూడ గ్రామంలో కొలువుదీరిన నాగ్బిడియా మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం పెద్ద దేవుడి సన్నిధిలో షేడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ విశ్వనాథ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి తో పాటు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తోందని అన్నారు.ఆలయాల్లో మాలిక వసతులు కల్పించడానికి నిధులు విడుదలకు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.దైవదర్శనం కోసం వచ్చిన భక్తులు సేద తీరేందుకు షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారికి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారాని ఆయన గుర్తు చేశారు.కాగా షేడ్ నిర్మాణ పనులు ప్రారంభించడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మెస్రం గోవింద్ రావు,నాయకులు మెస్రం అంబాజీ, మెస్రం దౌలత్, గ్రామ పెద్దలు పాల్గొనారు.

# రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలి





**ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో గల దాల్ మిల్ వద్ద మార్క్ పెడ్, ప్రజామిత్ర రైతు మ్యాక్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంతో పాటు మట్టి పరీక్ష యంత్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.రసాయనాల వాడకం వల్ల భూసారం తగ్గి భూమికి తీరని నష్టం జరుగుతుందని అన్నారు.రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు చేపట్టాలని సూచించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీను వాడి సాగు చేయాలని అన్నారు.పంట పొలాలలో రసాయనాల వాడకాలను తగ్గించాలన్నారు.ఆర్గానిక్ పంటలను పండించాలని సూచించారు.మట్టి పరీక్షా యంత్రం రైతులకు అందుబాటులో వచ్చిందని,ప్రతి ఒక్క రైతు ఈ యంత్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్కు వినతిపత్రం



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డులో గల ఎయిర్టెల్ టవర్ ఏరియా కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం రాకముందే డ్రైనేజీ నిర్మించాలని, వర్షాకాలంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి దోమలకు ఆవాసంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకులు పడితేనే రొడ్డంతా చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బంది తలెత్తు తుందన్నారు.ఇప్పటికైనా అధికారులు,పాలకులు తమ సమస్యలని పరిష్కరించాలని కోరారు.మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని,కరెంటు స్తంబాలు వేసి కరెంటు సక్రమంగా వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమం లో బత్తుల వెంకటేష్, అల్లంపల్లి రమేష్,గుండ ప్రవీణ్,చెల్ల శ్రీనివాస్,బియ్యల శంకరయ్య,తోట లక్ష్మణ్, ఆకేష్,కొడిమ్యాల వెంకటేష్, వసంత్,తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఖానాపూర్లో మే 1ఫస్ట్ నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

– ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ



**ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : ఖానాపూర్ పట్టణంలో మే 1 నుండి 31 వరకు వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ క్రీడ మైదానంలోని పరిస్థితుల్ని మంగళవారం పరిశీలించారు. సెలవుల్లో చిన్నారులను, విద్యార్థులను వివిధ క్రీడాంశాల్లో తీర్చిదిద్దడానికి నిర్మల్ జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాల మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు ఇందులో ఈ 5 క్రీడాంశాలలో తరిఫీదు ఇవ్వడం జరుగుతుందని జిల్లా క్రీడా అధికారులు తెలిపారు. ఇందులో గల క్రీడలు వెయిట్ లిఫ్టింగ్ కరాటే యోగ వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ ఆసక్తి ఉన్న చిన్నా రులు, విద్యార్థులు ఈ శిబిరాల్లో చేరడానికి శిక్షకుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలి. ఈ క్రింది క్రీడా శిక్షలు ఇంచార్జ్ లుగా షేక్ ఇమ్రాన్ పిడి, రాము పిఈటిషేక్ ఇర్ఫాన్ ఆరిఫ్ ఖాన్ షేక్ రిజ్వాన్ ఉపాధ్యాయులులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్మల్ జిల్లా క్రిడా అధికారి కోరారు.

# పోలీస్ జిల్లా కార్యాలయంలో పట్టుపడ్డ మైనర్ డ్రైవింగ్ 100కేసులు






– పేరెంట్స్ 107 మంది కలిపి అవగాహన ఎస్పీ జానకి షర్మిల
– అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డిల వెల్లడి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాలతో జిల్లాలో శాంతి భద్రతలు రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నివారణతో పాటు మైనర్ డ్రైవింగ్ పట్ల గత ఆదివారం నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో వారీగా స్పెషల్ డ్రైవ్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో 91మంది మైనర్లు 107 మంది తల్లిదండ్రులపై కేసులు నమోదైన దృశ్య అవగాహన సదస్సు నిర్వహించామని అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి అన్నారు ఈ మేరకు మంగళవారం జిల్లా కార్యాలయంలో వారికి ప్రమాదాల పట్ల వాటి నివారణ,మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే అవంతరాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో కల్పించామన్నారు. పిపిటి ద్వారా పూర్తిస్థాయిలో వీడియో చూపించాం అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాం నిరంజన్ రావు శేఖర్ రమేష్ రామకృష్ణ ఆర్ఎస్ఐలు పట్టుబడిన మైనర్లు వారి తల్లిదండ్రులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

– భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం
–కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)** : ప్రభుత్వ అమలు పరిచిన నూతన భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలి పారు. జిల్లాలోని సోన్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో భూ సమస్యలకు కలెక్టర్ కు దరఖాస్తులు చేయడం, లేదా సివిల్ కోర్టులను ఆశ్రయించడం జరిగేదని, ఫలితంగా ఏండ్ల తరబడి భూ సమస్యలకు పరిష్కారం లభించేది కాదు అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల భూ సమస్యలను దూరం చేయాలన్న ఉద్దేశ్యంతో ఎందరో అనుభవజ్ఞులైన రెవెన్యూ అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రాష్ట్రంలోని ప్రజల భూ సమస్యలను పరిశీలించి, సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ భూభారతి చట్టాన్ని అనుసరించి భూముల రిజిస్ట్రేషన్ విషయాలలో ప్రజలకు అనుమానాలు ఉంటే తహసిల్దార్ నుంచి ఆర్డిఓ, కలెక్టర్, ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. పట్టా పాస్ పుస్తకాలలో భూముల వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచడం, భూ కమతాలకు భూధార్ కార్డులను రూపొందించడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటుంది అని తెలిపారు. మే 01 నుండి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారుల నియామకంతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి గోవింద్, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఎంపీఓ కలీం, మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక నిజమైన లబ్ధిదారులతోనే ఎంపిక చేయాలి

– ఖానాపూర్ కడం పెంబి దాస్తురాబాద్ మండలాల ఇందిరమ్మ కమీటిలతో – ఎంఎల్ఏ బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్ల పథకం అన్నారు నిజమైన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పష్టం చేశారు మంగళవారం సాయంత్రంనుండి రాత్రి వరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలకు చెందిన ఇందిరమ్మ కమిటీలతో వ్యక్తిగతంగా చర్చించారు రాజకీయాలకు పైరవీలకు అతీతంగా నిరుపేదలైన ఇల్లులేని వ్యక్తుల్లే కె మొదటి ప్రాధాన్య ఇవ్వాలని అన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వం కీర్తిశేషులు కొట్నాక్ భీమ్రావు మంత్రి ఆధ్వర్యంలో నిర్మాణమైన ఇందిరమ్మ కాలనీలు ఈ నాలుగు మండలాల్లో ఇప్పటికీ నిదర్శనం గా ఉన్నాయని గుర్తు చేశారు గత ప్రభుత్వాల్లో నిరుపేదల పేరా జాబితాలు తయారుచేసి బిల్లులు లేకుండా సంఘటన వెలికి వస్తున్నాయని దీంతో ప్రస్తుతం జాబితాలో ఉన్న నిజమైన నిరుపేదలకు గతంలోనే ఇల్లు కేటాయించినట్లు రావడం దురదృష్టకరమన్నారు పేదల పొట్టలు కొట్టి బిల్లులు లేపుకున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులైన వారి కుటుంబ సభ్యులకు ఇళ్లను కేటాయించు కోరాదని ఆదేశించారు అవినీతి బంధుప్రీతి పైరవీలకు పాల్పడితే సొంత పార్టీ వ్యక్తినైనా సహించేది లేదని ఎమ్మెల్యే నిరు మోహమాటకంగ ఇందిరమ్మ కమిటీలతో అన్నట్లు తెలిసింది.

# కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీస్తుంది






**ఆత్రం సుగుణక్క**

**జైనూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోయేది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సుగుణక్క పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం అనంతరం ..దేశ అభివృద్ధి కోసం, బీద బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరిచేలా వ్యాఖ్యానాలు చేసిన విషయాన్ని సుగుణక్క ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల వ్యవస్థను కూడా రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ వాదులు అంబేద్కర్ భావాలను ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. ఇందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను సుగుణక్క అభినందించారు.ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి అసోసియేషన్ అధ్యక్షులు బాబాసాహెబ్ కంబ్లె,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ముఖిత్, భరత్ వాగ్మారె, మాజీ గ్రంథాలయం చైర్మన్ కనక యాదవ్ రావ్, కొడప హన్ను పటేల్, జంగు బాబు,జైనూర్, సిర్పూర్, లింగాపూర్ మండలం నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి ఆవిర్భావ వేడుకలు



**వర్ధన్నపేట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** : తెలంగాణ జన సమితి పార్టీ 7, వ ఆవిర్భవ దినోత్సవం వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జ్, ఎలిశాల రాజేష్ ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామం లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట మండల నాయకులు పెద్దూరు నాగరాజు పరకాలఅజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తుంది

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ పనులను వేగవంతం చేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ వేగ వంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు,గ్రామ కార్యదర్శులు పూర్తి బాధ్యతతో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని,అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని అన్నారు.వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని,ఇందిరమ్మ కమిటీలు కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ్ రావు,ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం.. ఇటు కరాటే.. అటు యోగ

రెండిటిలో రాణిస్తున్న వెంకటేష్.. సీనియర్ మాస్టర్‌గా గుర్తింపు







**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29:** యోగని నిత్యజీవితంలో అలవాటు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని యోగ కరాటే మాస్టారు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బేసిక్ హై స్కూల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు విద్యార్థులకు యోగ కరాటే నేర్పుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ చిన్నతనం నుంచే యోగా కరాటే ఆసనాలు చేయడంవల్ల మానసిక ప్రశాంతత ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడాలను ఎంచుకొని అందులో రాణిస్తే భవిష్యత్తులో ముందుకెళ్లడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కరాటే సాధన చేయడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందించు కోగలుగుతామని వారు అన్నారు. ప్రతి ఈరోజు విద్యార్థులకు యోగ కరాటే ఉచితంగా నేర్పిస్తున్నామని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని వారు తెలిపారు.

## అచ్చంపేట రెండు బార్ల షాప్స్‌కి టెండర్లు పూర్తి

– జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఎక్సైజ్ అధికారులు గాయత్రి







**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని రద్దయిన బార్ల స్థానంలో తిరిగి మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెండు మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ నిర్వహించగా, అందుకుగాను 18 దరఖాస్తు రాగా బార్ల కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా టెండర్ల దారులు సంబంధిత శాఖ ఉన్నత అధికారుల మధ్య నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ దేవా సహాయం ప్రొఫెషనల్ ఎక్సైజ్ అధికారిని గాయత్రి పేర్కొన్నారు. కాగా టెండర్ల ప్రక్రియ లో అప్లికేషన్ నెంబర్ 10 రాజేష్ తండ్రి కురుమారెడ్డి నివాసం వనపర్తి, కే ఆనంద్ తండ్రి జనార్దన్ రెడ్డి నివాసం సరూర్ నగర్ రంగారెడ్డి జిల్లా అప్లికేషన్ నెంబర్ 18 ఇద్దరు లాటరీ పద్ధతిన టెండర్ల ద్వారా బార్ షాపులను దక్కించుకోవడం జరిగిందని ఎక్సైజ్ అధికారిని గాయత్రి పేర్కొన్నారు. ఈ టెండర్ల ప్రక్రియలో ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు టెండర్ దారులు తత్తులు పాల్గొన్నారు

## బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** బుధవారం మఖ్తల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు,హిందీ పండిత్, ప్రముఖ సామాజిక వేత్త, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త లయన్ కందుకూరి అశోక్ కుమార్ ప్రారంభించారు. మఖ్తల్ పట్టణానికి చెందిన సాయిగంగా వాటర్ ప్లాంట్ యజమాని కీర్తి శేషులు డాక్టర్ సి లక్ష్మినారాయణ సాయిరాం వారసుడైన సి.రాకేష్ సౌజన్యంతో ఈ చలి వేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో సగటు మనిషికి కావలసింది పట్టెడు అన్నం గుక్కెడు నీళ్ళు ఎంతో అవసరమని అన్నారు. అదేవిధంగ వేసవి కాలంలో చలివేంద్రాల ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. మఖ్తల్ పట్టణ కేంద్రానికి సామాన్య ప్రజలు వారి అవసరాల నిమిత్తం వస్తుంటారు. వారికి గుక్కెడు నీళ్ల ఇచ్చి దాహార్తిని తీరిస్తే వారు ఎంతో సంతోష పడతారని సాటి మనిషికి కావలసింది ఇంతకు బాగ్యమ రొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఆఫీసర్ వాహిద్ అహ్మద్ ఖాన్, కంట్రోలర్ ప్రభాకర్ రంగయ్య, రవి, పరుశ రాముడు గోపాల్, నర్సిములు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యము విద్యకు అంతరాయం

– ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్






**వనపర్తి టౌన్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** బాల్య వివాహల కారణంగా బాలికల ఆరోగ్యము, విద్య కు అంతరాయం కలిగిస్తుందనీ, బాల్యవివాహాల జాతీయ సగటు రేటు 23.3% గా ఉందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే పేర్కొందనీ ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. వనపర్తిలో మంగళవారం అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా జరగనున్న బాల్యవివాహాల నిర్మూలన పై ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బాల్యవివాహాలకు ఏ మతం మద్దతు ఇవ్వదని, బాల్య వివాహాలను నిర్మూలించడంలో మత పెద్దలు, మత విశ్వాసకులను భాగస్వామ్యం కావాలన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 416 జిల్లాల్లో మత ఆధ్యాత్మిక వేత్తలతో ప్రార్థన స్థలాలు, కమ్యూనిటీ సెంటర్లు, మార్కెట్ల వద్ద బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బ్యానర్లు, ప్లకార్డులను ప్రదర్శించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పండిట్, పూజారి, మౌలి, గ్రంధిలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహం చట్ట ప్రకారం నేరం శిక్షార్హమైనది అనే గుర్తు చేస్తూ వీడియోను రూపొందించడం జరుగుతుందని ఈ వీడియోను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అనే హ్యాష్ టాగ్ తో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవశ్యకత ఎంతైన ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహ్ రహిత భారతదేశం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా 2022 నుంచి 160 ఎన్జీవోలు కృషి చేస్తున్నాయనీ తెలిపారు. 2030 నాటికి బాల్యవివాహాల రేటు ను 5% నికి తగ్గించడానికి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందనీ అన్నారు. భారతదేశంలో 9 ప్రధాన మతాలు (హిందూ, ఇస్లాం, క్రైస్తవం, సిక్కు, జైనం, బౌద్ధం, జుడాయిజం, బహ, జోరాస్ట్రిఇజం)చెందిన 17 మంది మత పెద్దలు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ఏకతాటి పైకి వచ్చి బాల్యవవాహాలను నిర్ద్వంద్వంగా ఖండించారన్నారు. బాల్యవివాహాలను అంతం చేయడానికి దేశవ్యాప్తంగా 400 జిల్లాల్లో జస్ట్ రైస్ ఫర్ చిల్డ్రన్స్ పనిచేస్తుందనీ తెలిపారు. ఒక్కరోజులో భారతదేశం అంతట 23 కోట్ల మంది పౌరులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సమాజానికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఏకకాలంలో సుమారు రెండు లక్షల బాల్యవివాహాలను గ్రామస్థాయిలో అడ్డుకున్నారనీ తెలియజేశారు. బాల్యవివాహాలు మాత్రమే కాకుండా బాల కార్మిక వ్యవస్థ, పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు, పోస్టర్ విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని చిన్నమ్మ థామస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి లీగల్ అడ్వైసర్ కృష్ణయ్య, యాక్సిస్స్ టు జస్టిస్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఎడ్విన్, మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ కన్నన్, గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ చంద్ర శేఖర్, సోషల్ మొబైలేజర్ రాజశేఖర్, ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీ లక్ష్మి, జ్యోతి అరుణ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 'భూ భారతి' చట్టం రూపొందించింది

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ సమస్యలపై రెండు అంచెల అప్పీల్ అవకాశం కల్పిస్తూ,సమగ్ర పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.మంగళవారం అయిజ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం–2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025, సమగ్ర అంశాలతో ఏప్రిల్ 14న ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు.భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు,18 నిబంధనలున్నాయని తెలిపారు.ధరణి వ్యవస్థలో కేవలం వ్యవసాయ భూములే నమోదు అవుతుండగా,భూ భారతి వ్యవస్థలో వ్యవసాయ,వ్యవసాయేతర భూములు రెండు కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.భూ భారతి చట్టంలో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని,హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని,రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు.2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామా ద్వారా భూమి కొనుగోలు చేసిన రైతుల దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి,అర్హత గల వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు. వారసత్వ భూముల మార్పిడికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసే విధానం అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.లైసెన్స్ సర్వేయర్లను నియమించి భూమి వివాదాలను సర్వే చేసి,మ్యాపులతో పట్టా పాస్ పుస్తకాల్లో చేర్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ధరణి వ్యవస్థలో భూ సమస్యలపై నేరుగా సివిల్ కోర్టుకే వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు భూభారతి చట్టంలో అధికారుల ఉత్తర్వులపై అసంతృప్తి ఉంటే తహసీల్దార్ నుంచి ఆర్డీవో,ఆ తర్వాత కలెక్టర్ వరకు అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్,రెవెన్యూ డివిజన్ అధికారికి,కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.గతంలో ధరణిలో 6500 అప్లికేషన్లు వచ్చినప్పటికీ, వాటిలో చాలావరకూ పరిష్కరించబడినవి, ఇప్పుడు కొత్త చట్టం ద్వారా అన్ని భూ సమస్యలు చట్టం ప్రకారం త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు.భూ వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే,చట్టం ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని,అధికారిలపై బాధ్యతలు అప్పగించడం ద్వారా నిర్దేశిత సమయంలో సేవలు అందిస్తామని తెలిపారు.భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు జిల్లా స్థాయిలోనే వేగంగా పరిష్కారమవుతాయని,రైతులు ఈ చట్టంపై అవగాహన కలిగి దీన్ని సమర్థంగా ఉపయోగించుకుని ప్రయోజనం పొందాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాసరావు, అయిజ తహసిల్దార్ జ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు,అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మధుసూదన్,మండల వ్యవసాయాధికారి జనార్ధన్,వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేనా?

– రైతు కళ్ళలో ఆనందం చూసేది ఎప్పుడు
– నష్టపారహారం అందలేదని భూ నిర్వాసితుల ఆవేదన





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన తీగలపల్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు, రైతులు కొంతమంది ఇప్పటికి నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులలో భాగంగా ఏదుల రిజర్వాయర్లో నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని తీగలపల్లి గ్రామ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందని ద్రాక్షగా మిగిలిపోయింది.భూ నిర్వాసితులకు పరిహారం అందక ఏళ్లతరబడి ఎదురుచూస్తూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల అప్పుడు మాయమాటలు చెబుతూ వచ్చారే తప్ప వారికి ఇప్పటివరకు న్యాయం జరగలేదు. కొల్లాపూర్ నియోజక వర్గం లోని పలు గ్రామాల ప్రజలు పాలమూరు–రంగారెడ్డి రిజర్వాయర్ లో తమ విలువైన భూములను నష్టపోయారు. అప్పట్లో మీకు న్యాయం చేస్తామని ఆనాడు ఎక్సైజ్ శాఖ మంత్రి మంత్రిగా ఉన్న ఈనాటి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీలకే పరిమితమయ్యారని, ఇప్పటివరకు భూ నిర్వాసికులకు పరిహారంతో పాటు పునరావసం కల్పించలేదని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు భూ నిర్వాసితులను న్యాయం చేసి పరిహారం అందించి ఆదుకోవాలని పాలమూరు– రంగారెడ్డి/ఏదుల ప్రాజెక్టులలో భూములను కోల్పోయిన రైతులు ప్రభుత్వాన్నీ,అధికారులను వేడుకుంటున్నారు.ఈ రెండు రిజర్వాయర్లు నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాల మధ్య ఉండడంతో ఒక జిల్లాకు ఒక న్యాయం ఇంకో జిల్లాకు ఇంకొక న్యాయమా అంటూ తీగలపల్లి భూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదేవిదంగా ఏదుల, పాలమూరు,రిజర్వాయర్లు రెండు జిల్లాల మధ్యలో ఉండడంతో వనపర్తి జిల్లాలోని రాయపాకుల, కొంకలపల్లి, ఏదులలో గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం, పునరావాసంతోపాటు రిజర్వాయర్లో చేపలు పట్టే విధంగా జీవనోపాధి కల్పించాలని కోరుతున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు భూములు కోల్పోయిన తీగలపల్లి గ్రామ ప్రజలకు మంత్రి జూపల్లి కృష్ణారావ్ ఉన్నా ఎలాంటి భరోసా ఇవ్వడం లేదని,ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని భూములు కోల్పోయిన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి వర్ధంతి



**నాగర్ కర్నూల్, (టౌన్)ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సామ జగన్ మోహన్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బంగారు బాబు మాట్లాడుతూ జాతీయ పతాకానికి అవమానం జరిగిందని ఎదురు నిలిచి నక్సలైట్ల చేతిలో బలి అయ్యారని, ప్రతి ఒక్కరు జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోప్రసాద్ శివ, వెంకటేష్, శ్రీకాంత్ ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆ గోడలు తొలగించాలని నిరసన



**నాగర్ కర్నూల్, టౌన్ –ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడలను వెంటనే తొలగించాలని కోరుతూ మంగళవారం బీసీ కాలనీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడల వద్ద బీసీ కాలనీ,సాయి నగర్ కాలనీ వాసులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ సంరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

– ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలి – సఖి కేంద్రం ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే




కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కువివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గానుగుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉప కేంద్రంలో ఉన్న ఔషధాల గడువు తేదీని పరిశీలించి, సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. తదనంతరం జిల్లాలోని వడ్లకొండ రోడ్డు నందు గల సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, స్టాఫ్ రూం, కౌన్సెలింగ్ గదులను తనిఖీ చేశారు. అలాగే మహిళలకు అందిస్తోన్న సేవల గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు వచ్చిన ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారని? బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హుస్సేన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

- మంత్రి సీతక్క గెస్ట్ హౌస్ ముందు ధర్నాకి సిద్ధమైన అంగన్వాడి టీచర్లు.
- అంగన్వాడి టీచర్లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు.
- ధర్నాలో పాల్గొన్న పలువురు అంగన్వాడీ టీచర్లు.




**పర్వతగిరి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** కంటికి నిద్ర లేదు, ఒంటికి సుఖం లేదు, పైగా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటూ ఇబ్బందులకు గురవుతున్నామని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పర్వతగిరి మండల పరిధిలోని పలువురి అంగన్వాడి టీచర్లను ముందస్తుగా స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో మండలంలోని పలువురు టీచర్లు ములుగు జిల్లాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ %ఇ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమం శాఖ, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఫిబ్రవరి 23న ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్లు ఆయాల పోస్టులను భర్తీ చేయుటకు ఫైల్ పై సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయాల, టీచర్ల పోస్టులను భర్తీ చేస్తూ, ఎండలు తీవ్రంగా ఉన్నందున మే నెల మొత్తం టీచర్లు, ఆయాలకు ఇద్దరికి కలిపి పూర్తిస్థాయిలో వేసవి సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ అయినా అంగన్వాడి టీచర్లు ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, రిటర్మెంట్ అయ్యే టీచర్లు ఆయాలకు సగం జీతం నెలసరి పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో మంత్రి సీతక్క గెస్ట్ హౌస్ ముందు



ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు వెళ్లే వారిని ముందస్తుగా పలువురి అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేశారని, ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ! రాష్ట్ర కమిటీ కోరే డిమాండ్లను తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయినా వారు పి.లక్ష్మీ భవాని దేవి ప్రాజెక్టు అధ్యక్షురాలు, జాటోత్ సుమిత్ర మండల కార్యదర్శి, బొంపల్లి రుక్మిణి రిటైర్డ్ అంగన్వాడీ టీచర్, జిల్లా నాయకురాలు ఉన్నారు.

## తొర్రూరు గోశాలలో అవినీతి పరులపై కేసు నమోదు ఫలించిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ పోరాటం



**తొర్రూరు, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** తొర్రూరు పట్టణంలో పదహారేళ్ళ క్రితం గోవుల సంరక్షణ,పోషణ నిమిత్తం శ్రీ గోపాల గోవర్ధన గోసంరక్షణ శాల ఏర్పాటు చేశామని,గత పన్నెండు సంవత్సరాల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్, రశీదులు, డబ్బులు, మూలధనాన్ని గోశాల మాజీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, మరొక మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి,మాజీ ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య,మాజీ కోశాధికారి మచ్చ సురేష్ మరియు వారి అనుచరులు అవినీతికి పాల్పడి సుమారు యాభై లక్షల కు పైగా స్వాహా చేశారని దీనిపై గత మూడున్నర ఏళ్ళుగా పోరాటం చేశామని,ఆ పోరాటం ఫలించి వారిపై తొర్రూరు పోలీసు స్టేషన్ లో 318(4),127(2),292, ఆర్/డబ్ల్యూ3(5) బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదయ్యిందని గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు గోశాల లో గోవుల వ్యథ చూడలేక ఎన్నోసార్లు కార్యవర్గం దృష్టికి తీసుకెళితే తనపై భౌతిక ధాడులకు దిగారని, నానారకాల బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశారని, పన్నెండు సంవత్సరాల క్రితం అప్పగించిన డెబ్బై ఐదు ఆవుల సంతతిని ఎప్పటికప్పుడు అమ్ముకొని, పోలీసు వారు స్వాదీన పరుచుకుని గోశాలకు అప్పగించిన 517ఆవులను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని,ఈ విషయాన్ని పలుమార్లు అధికారులను సంప్రదించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అని,ఇంకా విస్తుపోయే నిజం ఏంటంటే తొర్రూరు లోని కంఠాయపాలెం రోడ్డు నందు నకిలీ గోశాలను పై గోశాల సభ్యుడొకరు రిజిస్టర్ చేసి దాని పేరు మీద డబ్బులు వసూలు చేసుకొని ఈ గోశాలకు పోలీసు వారు అప్పగించిన 40 ఎద్దులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని తెలిపారు.ఇప్పటికైనా ఎవరైనా గోశాలలను పెట్టి హింధువులను మోసగిస్తూ,గోవులను హింసించే వారిని తప్పనిసరిగా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంలో యువత పాత్ర కీలకం

– ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాలి
– జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ బాను చిబ్

**ఆత్మకూర్, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువతే కీలక పాత్ర పోషించిందని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన పేదలకు అందించే బాధ్యత యువత పైన ఉందని జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



ఉదయ్ భాను చిబ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఎల్బీనగర్లో రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ అధ్యక్షత జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా జాతీయ ఇన్చార్జి కృష్ణ అల్లవార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ శివసేన రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి ఖలీద్ హాజరై యువత ఈ విధంగా పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్, ఇంచార్జు పడాల రాహుల్, అశ్విన్ రాథోడ్ సూచలతో పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ నాయకత్వంలో నియోజకవర్గ యూత్ కమిటీ సభ్యులు భారీగా తరలి వెళ్లారు. మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగులో జాతీయ అధ్యక్షులు ఉదయ్ బాను చిబ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు చేరవేయాలి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పథకాలను అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ బలమని, వారి పాత్రే కీలకమన్నారు. రాబోయే భవిష్యత్తు యూత్ కాంగ్రెస్ దేనని యూత్ కాంగ్రెస్ ప్రతి నాయకులు, కార్యకర్తలు వీర సైనికుల్లా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలను, అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ ప్రజలకు అండగా నిలిచి అన్ని విధాల ఆదుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్, సింగారపు రాజేష్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అల్లం శ్రీరామ్, ఉపాధ్యక్షులు పిట్టల అనిల్, వల్లెం సాయి, మండలాల అధ్యక్షులు రమేష్ నాయక్, తనుగుల సందీప్, అప్పం కుమారస్వామి, దొమ్మటి కృష్ణకాంత్, మండల ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

– నడికూడ, పరకాలలో అవగాహన సదస్సులు.
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**పరకాల, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :** భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి లోని సాయిరాం గార్డెన్ లో, పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు ఆర్డీవో, తహసిల్దార్ వివరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్నరైతులు, ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ముద్రించిన కరపత్రాలను చదివి అవగాహన పెంపొందించు కోవాలన్నారు. కొద్ది రోజుల్లోనే ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించుకోనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునేందుకు భూభారతి చట్టం ద్వారా అవకాశం ఉందన్నారు. తప్పుగా ఏవైనా పాస్ బుక్కులు ఇచ్చినట్లయితే వాటిని క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ వరకు పహాణీల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంలో ముఖ్యమైన అంశం అప్పీలు వ్యవస్థ అని పేర్కొన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. 90% భూ సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం కల్పించిందన్నారు. 15 రోజుల్లో భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూభారతి చట్టంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన నడికూడ జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, హరీష్, ఊమిక కు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా భూభారతి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ నారాయణ, నడికూడ తహసీల్దార్ నాగరాజు, స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులతో పాటు నడికూడ, పరకాల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పశుపతినాథ్ స్వామి దేవాలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు..

– జమ్ము కాశ్మీర్ పహల్గం ఉగ్రవాదుల దాడి..
– హిందూ సమాజంపై తీవ్రవాదుల దాడులపై వివరించిన ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి..

**ఎల్కతుర్తి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానంలో వైశాఖమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళవారం రోజున నిర్వహించి ఆలయమునకు వచ్చినటువంటి భక్తులకు అందరికీ జమ్ము కాశ్మీర్ పహాల్గాం ఉగ్రవాదుల దాడి గురించి వివరించుకుని హిందువుల మీద ఉగ్రవాదుల దాడులు అనేకం జరుగుతున్నాయి పహాల్గాం దాడిలో హిందువుల మీద వారికున్నటువంటి అక్కసు స్పష్టంగా తెలిసేట్లు



హిందూ మతంలో ఉన్నటువంటి వారిని అడిగిమరీ దాడి చేసి చంపడం చాలా హేయమైన చర్యగా హిందువులందరూ ముక్తకంఠంతో ఖండించాలి అని తీవ్రవాదులకు భారతదేశంలో ఉండి సహకరించేటువంటి వారందరినీ కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నామని దూప దీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, కోడం రమేష్, అంబాల కిషోర్, అంబాల బాబు,విజయ శ్రీ, జ్యోతి, రజిత, స్వరూప భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## బయ్యారంలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తొలగించడం పిరికిపంద చర్య..!

– జెండాలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి
– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్



**బయ్యారం, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండాలు తోరణాలను పలుకూడల్లలో, కరెంట్ పోల్స్ కు కట్టుకున్నారు.కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో గాంధీసెంటర్లో కొంతమంది గ్రామ పంచాయతీ సిబ్బంది వాటిని తీసి వేయడంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడుతూ రజతోత్సవ సభ జరుగుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు తమ పార్టీ జెండాలను కావాలని తీసివేశారని,ఇలాంటి పద్ధతి ఎక్కడ చూడలేదని,గతంలో బిఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించిన వారే వెనుక ఉండి పార్టీ మారి,పార్టీ జెండాలను జీర్ణించుకోలేక ఈ అనైతిక చర్యలకు పాల్పడి ఉండవచ్చని అన్నారు.పార్టీ జెండాలను తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పార్టీ అభివృద్ధిని కానీ, కార్యకర్తల మనోభావాలను కానీ ఎక్కడ దెబ్బ తీయలేరని,రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించి ప్రజల్లో ఆదరాభిమానాలు చొరగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఎర్రసంగి పాపయ్య, భూక్య శ్రీను,నీలారపు సంపత్, కీర్తి ఉదయ్, పోతుగంటి గణేష్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

**చేన్నరావుపేట 29 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్కల్ చెడ కోనపురం ఉప్పర పెల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఏవో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో శశికాంత్ సీఈఓ చిట్టె రవి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ మండల ఉపాధ్యక్షుడు నన్నేబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ తిరుమల్ మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు మండల నర్సింహ రావులు నారాయణ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ బోనగిరి సారయ్య బోనగిరి స్వామి మాలోథ్ పూల్ సింగ్ నారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ చేరాలు కోనపురం ఉప్పర పెల్లి మాణిక్యం తండా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ తిరుపతి రెడ్డి నర్సు నాయక్ మల్లా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పురం మల్లయ్య బాబు రావు రమేష్ షేక్ కయాజ్ పడిదం రాకేష్ తేజవత్ రాజు శ్రీకాంత్ బాధవత్ రవి రంజీత్ పాలకవర్గ సిబ్బంది కట్ట రెడ్డి శ్రీనివాస్ సలీం రాజు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో కోవర్టు రాజకీయాలు ఇక సాగనివ్వం

– మచ్చలేని నాయకులపై విమర్శల?
– రాయపర్తి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్.
– పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో వచ్చిన మాతృమూర్తి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గంలో కోవర్టు రాజకీయాలను ఇక సాగనివ్వబోమని రాయపర్తి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ హెచ్చరించారు. మంగళవారంరాయపర్తి మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఏ మహేష్, ల నిరా దారమైన వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతు అగ్రరాజ్యం అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్తగారి ఊరైన చర్లపాలెం తో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు అన్నారు. ఝాన్సీ రెడ్డి రాకతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న దయాకర్ రావు ఆమె పౌరసత్వాన్ని అడ్డుకోవడంతో తన వారసత్వాన్ని (ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి) ఎన్నికల బరిలోకి దించి రాజకీయ ఉద్దండుగా గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావును మట్టి కరిపించిన విషయాన్ని జీర్ణించుకోలేని దయాకర్ రావు తన చెంచాలతో ఝాన్సీ రెడ్డి కుటుంబం పై నిందారోపణలు చేస్తున్నారు అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కుట్రలు కుతంత్రాలతో అధినేతల పంచన చేరే దయాకర్ రావు ఇప్పుడు కూడా పాలకుర్తి నియోజకవర్గం లో మళ్లీ అటువంటి కుట్రలకు తన అనుచరులతో తెరతీస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు అన్నారు. తాను పుట్టిన చర్లపాలెంలో ప్రజలందరికీ తెలియని తిరుపతిరెడ్డిని కన

## జిన్న లచ్చన్నను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మరిపెడ,ఏప్రిల్29(ప్రజాజ్యోతి) :** మరిపెడ రిపోర్టర్ జిన్నా లచ్చన్నను మరిపెడ మండల కేంద్రంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,కొండం దశరథం లు పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.లచ్చయ్య త్వరలోనే కోలుకొని తన వృత్తిలో మునుపటి వలె చురుకుగా పాల్గొని సమాజసేవలో భాగం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా



వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండగాని వెంకన్న,అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి,పొన్నం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎస్ ఐ నాగరాజు

అడ్డగూడూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):




అడ్డగూడూర్ మండలం లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ నాగరాజు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆలేరు మొటకొండూరు ఏరియా ల లో ఒక్కేసారి వరుసగా ఇండ్లలో దొంగతనాలు అయినాయి, ఇంకా హయత్ నగర్ ఏరియా లో గొర్ల దొంగతనం అయినది, కావున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి, కొత్త వాళ్ళు వచ్చినపుడు పోలీసు వారికి సమాచారం ఇవ్వండి పోలీసు వారితో పాటు ఉ ఒడి ఏటువంటి దొంగతనలు జరుగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉ ంది.అందుకోసం పోలీసు వారికి సహకరించాలని తెలియజేశారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు వేయించండి.. మీ పశువులను కాపాడుకోండి

### పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్

తుంగతుర్తి, ఏప్రిల్ 29,(ప్రజా జ్యోతి):

పశువులల్లో వచ్చే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ఒకటనీ, సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు,వాటి పాలు తాగిన



దూడలు మృత్యువాత పడే అవకాశం ఉందని, అందుకే ముందస్తుగా టీకాలు వేయించాలని తుంగతుర్తి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ సూచించారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గాలి కుంటు వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పశువులకు పోగులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నగేష్, ఎల్ ఎస్ ఏ రాజశేఖర్, వి ఏ రవి, డీ ఎస్ నాగరాజు, బుచ్చిబాబు, గోపాలమిత్రలు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, శ్రీను, పశుమిత్ర గణేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానించిన రెడ్ క్రాస్

భువనగిరి,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలోని ఫడినగర్ కి చెందిన ఇఫ్ఫాత్ కౌసర్ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్స రంలో,440 కి గాను 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి,ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఇండియన్ రెడ్ క్రాస్,సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్.శేక్.హమీద్ పాష ఆధ్వర్యంలో సంజీవనీ పెయిన్ రిలీఫ్ సెంటర్ సౌజన్యంతో



ఘనంగా సన్మా నించడం జరిగింది.ఈ సందర్భంగా శేక్.హమీద్ పాష మాట్లాడుతూ ఇంటర్మీ డియట్ ఫలితాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన,ఇఫత్ కౌసర్ నీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో,ఎన్నోవిజయాలు సాధిం చాలని అలాగే దేశం మరియు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు,అందించాలని వారు కోరారు.అదేవిధంగా సమాజ సేవలో ముందుండి సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొ నాలని,వారు ఈ సందర్భంగా కోరారు.ప్రతి విద్యార్థి,కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకో వాలని వారు కోరారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,చదువు లేనిదే అభివృద్ధి కష్టమని వారు ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ క్రాస్ సొసైటీ పట్టణ కమిటీ డైరెక్టర్ యండి సుజావుద్దీన్,సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ యజమాని యం.డి సమీ అహ్మద్,ఎం.డి శాదేం అహ్మద్, శ్రీనివాస్ చారి,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( ప్రజాజ్యోతి ):

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, నిరుపేదల కుటుంబాలకు ఎంతోఉ



పయోగపడుతుందన్నారు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో మంగళవారం నేరెళ్ల వెంకటయ్య కు 42వేలు, నిమ్మల సైదమ్మకు 37,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి లింగయ్య యాదవ్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడు లేని విధంగా, అత్యధికంగా పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్నామని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవ తీసుకొని పెద్ద సంఖ్యలో చెక్కులు మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గ సమస్యలపై అభివృద్ధిపై ఎమ్మెల్యే చిత్తశుద్ధితోపనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామ సైదులు యాదవ్, ఉగిడి ఆంజయ్య యాదవ్, జంగిలి లింగయ్య యాదవ్, ధీరవత్ లింగ నాయక్, జమ్మిగుంపు రామయ్య, కృష్ణ , శివ, నరేష్, బడేటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు
### ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య

కోదాడ టౌన్, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి ఏడాదిన్నర కాలం గడుస్తున్న





పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవన్ లో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏప్రిల్ నెలలో జరుపుకునేహో విశ్రాంత ఉద్యోగులపుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగాహోరు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూశామని కానీ నేటి వరకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలన్నారు. అనంతరం పుట్టినరోజు, పెళ్లిరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘువర ప్రసాద్, హనుమారెడ్డి, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, గడ్డం నరసయ్య,వరప్రసాద్,భ్రమరాంబ, శోభ,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా రాయించు నరసింహ

### నూతన కార్యవర్గం ఎన్నిక,ప్రమాణ స్వీకారం

మిర్యాలగూడ, ఏప్రిల్ 29,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలోని సుందర్ నగర్ కార్యాలయం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా రాయించు నరసింహ రెండవ సారి ఎన్నిక కాగా,కార్యదర్శిగా మేడిపల్లి సైదులు, కోశాధికారిగా రాచమల్ల వెంకన్న ల తోపాటు ఇతర కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి,నలగొండ జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ లు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేసి, ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కమిటీ ని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలన్నారు.ఏ సమస్యలు ఉన్న తమకు తెలియజేసినట్లయితే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామన్నారు. వాట్సప్ గ్రూపులలో మెసేజ్ ల ద్వారా సంఘం విషయాలు బయటకు తెలిప కూడదని,నేరుగా సంఘం ఆఫీస్ కి వచ్చి విషయాలను వివరించాలన్నారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు సహాయ సహకారాలు అందించాలన్నారు. బిల్డింగ్ కమిటీ వారు,నూతనంగా ఎన్నుకోబడ్డ సంఘ సభ్యులు అందరు కలసి సంఘ భవనం పూర్తి చేసే అంతవరకు అందరూ సమన్వయంతో ముందుకు నడవాలన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కృష్ణ మూర్తి,మాజీ గౌరవ అధ్యక్షులు కేతేపల్లి యాదగిరి,జంపాల సత్యనారాయణ,గౌరవ




అధ్యక్షులుహనుమంతు,గోలి యాదగిరి,నాగబెల్లి యాదగిరి, జజాల శ్రీను,నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది: నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం.

నిడమానూరు, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే



కుందూరు జైవీరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను మంగళవారం నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం పంపిణీ చేశారు.ఈసందర్భంగా నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ముప్పారం గ్రామానికి చెందిన గోశెట్టి జ్యోతికి రూ40వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్, మండల యుత్ కాంగ్రెస్ నాయకులు ఆలంపల్లి క్రిష్ణ, ఆలంపల్లి మైసయ్య, కంచి రవి, కోట్ల సైదయ్య, పగిళ్ల సైదులు, తదితరులు, పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: కోటా రమేష్

చిట్యాల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మల్లం యాదయ్య 29వ



వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభించిన డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ అనంతరం మాట్లాడుతూ మల్లం యాదయ్య ప్రజాతంత్ర ఉ ద్యమంలో పనిచేస్తున్న క్రమంలోనే మరణించారు ఆయన కుమారుడు మల్లం మహేష్ విద్యార్థి నుండి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘంలో విద్యార్థి యువజన సమస్యలను పనిచేస్తూ సమాజం మార్పుకు తన వంతు కృషి చేస్తున్నాడు. యువత డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉ ండాలని ఇలాంటి వాటిపై ప్రభుత్వం ఉక్కు పాదం అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లం మహేష్ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గణేష్ ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, నరసింహ,ఆరూరి నరసింహ,రమేష్ సాయి కిరణ్ రెడ్డి, లింగస్వామి,ఆరూరి పవన్,మేడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేయవద్దు: సీపీఎం నాయకులు

చిట్యాల ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)

ధాన్యం కొనుగోలు లారీలకు అదనంగా రైతుల పై వేసే వెయిటింగ్ చార్జీలను వసూలు చేయవద్దు అని సిపిఎం,రైతు సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహా లు డిమాండ్




చేశారు.చిట్యాల మండల తహశీల్దార్ కృష్ణా నాయక్ కు మంగళవారం నాడు ఈ మేరకు వారు వినతి పత్రం అందజేశారు.రైస్ మిల్లర్లకు ప్రభుత్వం కెటాయించిన ధాన్యం సరిపోవడం వల్ల అదనంగా దిగుమతి చేసుకోలేమని, మిల్లు యజమానులు చెప్పటం తో మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపకపోవటంతో రైతులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్యాలగూడెం ఇతర ప్రాంతాలకు ధాన్యం బస్తాలు పంపకుండా ఇక్కడే కొనుగోలు చేసి రైతులకు సహకారం అందించాలని కోరారు. వినతి పత్రం తీసుకున్న తహశీల్దార్ కృష్ణా నాయక్ కలెక్టర్ దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, వడ్డగాని మహేష్ గుండాల యాదయ్య, పల్లపు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు

### కొంపల్లి బిక్షపతి

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో



మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు.పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభను ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు.తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి ఎనలేని కృషిచేసి బలోపేతం చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్,పాల్వాయి వెంకటయ్య, మాండన్ రేణుక, నామ నాగయ్య,జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం,అయోధ్య,ఉపేందర్,రవీందర్,రామకృష్ణ, రాములు,పోచన్న,ప్రసాదు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బి ఎం సి వారి పరిధిలో గణపవరం గ్రామం లో సంఘం డెయిరీ తరపున పశువైద్య శిబిరం

కోదాడ రూరల్ ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి ):

డాక్టర్ యం. యశ్వంత్ రామ్ మరియు ప్రదీప్ ఉమామహేశ్వరరావు





మరియు తెలంగాణ జోన్ హెడ్ కే నాగప్రభు మరియు కోదాడ ప్లాంటు బిఎంసి మేనేజర్ వరప్రసాద్ రావు సూపర్వైజార్స్ రమేష్, రామక్రిష్ణ మిల్క్ కలెక్షన్ ఏజెంట్ రాధాకృష్ణమూర్తి గ్రామ రైతులు రవి , హనుమంతురావు, లింగయ్య, బుచ్చలు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగింది రైతులు యొక్క సందేహాలను డాక్టర్ వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరాన్ని రైతులను సద్వినియోగం చేసుకుని చాలా సంతోషించారు.

## 25 ఏళ్ల క్రితం భయం భయంగా.. ఇప్పుడు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా..

### ఘనంగా మాజీ జెడ్పిటిసి బానోతు మంజుల, మాన్సింగ్ సిల్వర్ జూబ్లీ వివాహ వేడుక

తుంగతుర్తి, ఏప్రిల్ 29,(ప్రజా జ్యోతి):

ఆ జంట 25 ఏళ్ల క్రితం భయభయంగా పెళ్లి పీటలపై కూర్చున్న దంపతులు మంగళవారం తమ కుమారుడు సభ్యుల ప్రోత్సాహంతో మళ్లీ పెళ్లి



పీటలేక్కారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వివాహ వేడుకకు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆది దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మత్తు పదార్థాలను యువత విడనాడాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):

మత్తు పదార్థాలను యువత విడనాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు.




సూర్యాపేట పట్టణంలో మంగళవారం ఎస్ వి డిగ్రీ కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల,మెడికల్ కళాశాలల పార్కులో మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను నాశనం చేసుకుంటున్నా యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న తాను జాతరలు,ఉత్సవాలు వారాంత సంతలలో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.మద్యపానం,ధూమపానం ఆరోగ్యాని,కి హానికరం డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు చేతుల మైక్ పట్టుకోని విచిత్ర వేషధారణతో వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## మైనార్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తాం

కోదాడ టౌన్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):

కోదాడలో మైనర్ లు వాహనాలు నడుపుతున్నట్లయితే గుర్తించిన పట్టణ



ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైక్ నడుపుతున్న ఫోటోను కానీ వీడియోలు కానీ తమ అధికారి చరవాణి 8712686009 నంబర్ పంపాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు ఓపెన్ గా ఉంచుతామని తెలిపారు. మైనర్లకు ప్రమాదాలు జరగకుండా కాపాడేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నైట్ డ్యూటీలో అప్రమత్తతతో దొంగ పట్టివేసిన పోలీసులు

– కానిస్టేబుల్స్ ప్రేమ్ సింగ్, మహమ్మద్ అజీమ్‌కు ఎస్సై అభినందన



**రాజంపేట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నైట్ డ్యూటీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ ఎన్. ప్రేమ్ సింగ్ మరియు మహమ్మద్ అజీమ్ అప్రమత్తతతో ఓ చోరీ కేసును గుర్తించి దొంగను పట్టుకున్నారు. తెల్లవారు జామున అనుమానాస్పదంగా బండిపై వెళ్తున్న ఒక వ్యక్తిని గుర్తించిన వారు అతడిని ఆపి తనిఖీ చేపట్టారు. తనిఖీలో అతని వద్ద దొంగతనానికి ఉపయోగించిన సొమ్ము మరియు వస్తువులు లభించాయి. పోలీసుల విచారణలో, ఈ వ్యక్తి బిక్కనూర్ మండలం మరియు కామారెడ్డి పట్టణంలో అనేక దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. వెంటనే పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి, న్యాయ స్థాయికి (జ్యుడిషియల్ రిమాండ్‌కు) పంపారు. నైట్ డ్యూటీ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి తనిఖీల ద్వారా దొంగను పట్టుకున్న కానిస్టేబుల్స్ ప్రేమ్ సింగ్, మహమ్మద్ అజీమ్‌లను రాజంపేట పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ పుష్పరాజ్ అభినందించారు. ఈ ఘటన స్థానికంగా పోలీసుల నేర నియంత్రణపై కట్టుదిట్టమైన కృషిని ప్రతిబింబిస్తోంది. పోలీస్ బృందం యొక్క ఈ స్పందనకు స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**రెంజల్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బాగేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బోయి మల్లయ్య అనే లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల స్పెషల్ డ్రైవ్



**రుద్రూర్ (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై సాయన్న, పోలీసు సిబ్బంది రుద్రూర్ నుండి కోటగిరి వెళ్లే ప్రధాన రహదారిలో మంగళవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్న 26 మంది వాహనదారులకు పోలీసులు 5760 రూపాయల జరిమాణాలు విధించారు. సీపీ ఆదేశానుసారం ప్రతిరోజు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని రుద్రూర్ ఎస్సై సాయన్న వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయన్న తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి న్యూస్ ఏప్రిల్ 29:** కామారెడ్డి వివేకానంద పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2001 2002 బ్యాచ్కు చెందిన పదవ తరగతి విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు గుర్తుచేసిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు వారు బోధించిన పాటలు క్రమశిక్షణ వల్ల ఈరోజు సంతోషంగా ఉద్యోగాలను వ్యాపారాల్లో స్థిరపడి ఉన్నామని జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ గురువులకు అభివాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శాలిని శిల్ప తదితరులు పాల్గొన్నారు

# తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామినీ సుప్రభాత సేవలో దర్శించుకున్న బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్దపట్లోలశ్రావణి దేవేందర్ రెడ్డి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 29.** మంగళవారం ఉదయం 2:45: నిమిషాలకు తిరుమల వెంకటేశ్వర స్వామి యొక్క సుప్రభాత సేవలో తన పెళ్లిరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదాలు పొందడం జరిగింది తాను గత పది సంవత్సరాలుగా తన పెళ్లిరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి యొక్క సేవలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను నా కుమారుని యొక్క ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆమె స్వామి వారిని వేడుకున్నారు స్వామి వారి సుప్రభాత సేవదర్శనంఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిందని శ్రీవారిఆలయం యొక్క ధ్వజస్తంభ దర్శనం మహా అద్భుతం అని ఆమె పేర్కొన్నారు గ్రామ ప్రజలు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ఆమె స్వామి వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోలదేవేందర్ రెడ్డి పట్లోళ్ల నిశాంత్ రెడ్డి బి ప్రశాంత్ రెడ్డి మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నత్త నడకన సాగుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాలు

- ధాన్యం ఆరింది కొనుగోలులో జాప్యం
- హమాలి కొరత వల్లనే కాస్త ఆలస్యం అవుతుందని ఐకెపి
- రైతులు సంఘటితమై హమలి చేస్తున్న వైనం
- మండల ఏపిఎం దృష్టికి వెళ్లిన సమస్య?
- మా చేతిలో ఏమీ లేదు సమస్య కారణం హమాలీ ల కొరత
- మమ్మల్ని ఏం చేయమంటారు ధాన్యం ఆరింది కాంటలు ఆగాయి
- పక్షం రోజుల ముందు ప్రారంభించిన కాంట 20 నంబర్ సీరియల్ దాటలేని వైనం
- వాతావరణ దృశ్య అయోమయంలో రైతాంగం
- ఇలా నత్త నడకన సాగితే ఖరీఫ్ వచ్చే అవకాశం పక్కా

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 29** చుక్కాపూర్ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రం నత్తనడకన సాగుతోందని రైతులు వాపోతున్నారు. కోతలు ముగిశాయి ధాన్యం ఆరబెట్టడం జరిగింది. కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న రైతాంగం. ఈ జాప్యానికి కారణం ఎందుకు? ఐ కే పి సిబ్బందిని అడగగా హమాలీల కొరతవలన జాప్యం జరుగుతోంది. మేమేం చేయలేం మమ్మల్ని ఏం చేయమంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి. పని సరిగా జరగడం లేదు అన్ని ఏర్పాట్లు చేసాం హమాలీలు లేరు ఉన్న ఒక్క హమాలి బ్యాచ్ వాళ్ళ పని వాళ్ళు చేస్తున్నారు. ప్రారంభమై పక్షం రోజులైనా సీరియల్ నెంబర్ 20 కూడా దాటలేదు. సుమారు 200 వరి ధాన్యం కుప్పలు ఎండబెట్టి ఆరబెట్టి కుప్పలు చేసి పాలిథిన్ బార్దన్ కప్పేసిన వైనం. కంటలు ఎప్పుడు అవుతాయి అని ఎదురుచూస్తున్న రైతులు.

**కొందరు రైతులు సంఘటితమై..!**

వారికి వారే మూకుమ్మడిగా కొందరు రైతులు ఏకమై వారి యొక్క వరి ధాన్యం కుప్పలను వాళ్లే కాంట చేసుకుంటున్న వైనం. ఈ విషయంపై సెంటర్ కు సంబంధించిన వారిని వివరణ కోరగా మీరు కూడా వారిలాగే రైతులందరూ ఏకమై మీయొక్క వరి ధాన్యాన్ని మీరే కాంటా చేసుకోండి. అందుకు మేము సహకరిస్తాం. కానీ హమాలీలను తేవడం మా వల్ల కావడం లేదు హమాలీల కొరత చాలా తీవ్రంగా ఉందని తేల్చి చెప్పేసారు.

**మండల ఏపీఎం సందర్శించి..?**

రైతుల సమస్యలను తీర్చడానికి ఏపిఎం దృష్టికి వెళ్లగా సెంటర్ ను విజిట్ చేసి ధాన్యం కుప్పలను చూసి ధాన్యమంతా ఆరింది. కొనుగోలు జాప్యం జరుగుతోంది వాస్తవమే రైతులు అధైర్య పడవద్దు కచ్చితంగా ప్రతి గింజను కొనుగోలు చేస్తాం. ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదు ఐకెపి ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. రైతులు ఇందుకు సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఐకెపి సెంటర్ లను బలోపేతం చేసేందుకు జిల్లా కలెక్టర్ లు సహకార సంఘాల నుండి కాకుండా, ఐకెపి సిబ్బంది ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించడం ద్వారా ఐకెపి సిబ్బంది కొనుగోలు చేయడం వలన సంఘాలు బలోపేతం అవుతాయని మంచి దృక్పథంతో కేంద్రాలను ప్రారంభించారు.



**రైతులలో ఆందోళన..!**

ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు ఇటీవలే వాతావరణ దృశ్య నల్లితేగులు , సూడి దోమ, మెడ విరుపు లాంటి వరిని చుట్టూ ముట్టాయి. అయినా రైతాంగం రోగాలను తట్టుకొని పండించిన పంటను కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చారు. తదుపరి కొనుగోలు కేంద్రంలో 17% తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టి పాలిథిన్ కవర్ తో కప్పి పెట్టేసుకున్నారు. తదుపరి కాస్త మైచర్ విషయానికి వస్తే ప్రస్తుతం 10 శాతం మాత్రమే మైచర్ రావడం వలన రైతులు లాస్ అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలను వెతకండి..!**

తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లుకు పంపడం కొనుగోలు కేంద్రం సెంటర్ యొక్క బాధ్యత, అయితే హమాలీల కొరత వలన జాప్యం జరగడంతో నత్త నడకన సాగుతున్న వైనం. ఇలా సాగితే వరి ధాన్యం వద్ద రాత్రంతా నిద్రపోవాల్సి వస్తుంది. దీనికి కారణం దొంగల భయం అని అంటున్నారు. అంతేగాక ఈ జాప్యం ఇలాగే కొనసాగితే ఈ ఎండాకాలం పోయి మళ్లీ వర్షాకాలం వచ్చే అవకాశం లేకపోలేదు అదేవిధంగా ఈ జాప్యం వలన స్కూల్ పిల్లలకి సెలవులు ఇచ్చి కూడా లాభం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని త్వరగా అమ్ముకొనీ వేసవి సెలవులలో పిల్లలతో కాస్త సరదాగా విహారయాత్రలకు వెళ్దాం అనుకున్నా తల్లిదండ్రులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు..?

**పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తారా లేదా..?**

ఐకెపి సిబ్బంది స్పందించి హమాలీల కొరతను తీర్చి యధావిధిగా కొనుగోలును త్వరితగతిన పూర్తి చేసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు పంపే దిశగా దృష్టి సాధించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం దృశ్య ఎండబెట్టిన ధాన్యం కూడా తడిసి ముద్ద అయ్యే అవకాశం కూడా ఉందని అట్టి దాన్యం వలన రైతులు దివాలు తీసే పరిస్థితి వస్తుందని ముందుచూపుతో ఈ యొక్క జాప్యానికి ప్రత్యామ్నాయం వెతకాల్సిందిగా రైతుల పక్షం కోరుతోంది.

**కొనుగోలు సెంటర్ లో రాత్రి విద్యుత్ సరిగ్గా లేకపోవడం..?**

కొనుగోలు సెంటర్ లో విద్యుత్తు పూర్తిస్థాయిలో బల్బులు వెలిగించడం లేదు ఎందుకో మరి, పెరుకు పెట్టారు చిన్న బల్బులు, అవి అక్కడే వెలుగుతున్నాయి తప్ప దూరం వెలుగు రావడం లేక దొంగల భయంతో బెంబేలవుతున్న రైతులు, నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కుప్పల వద్ద పురుగు పుట్ర లాంటివి ఏవైనా దరిదాపులకు వస్తాయని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కూడా పరిగణంలో తీసుకొని విద్యుత్తు వెలుతురును పూర్తిస్థాయిలో అమర్చవలసిందిగా ఐకేపీసీ సిబ్బందిని కోరుతున్నారు. ఏది ఏమైనా అప్పటికి పూర్తిగా ఐకెపి సిబ్బంది బాధ్యత వహించి తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం అప్పగించిన ఈ యొక్క కొనుగోలులో ఇబ్బంది లేకుండా త్వరగా ధాన్యాన్ని తరలించే దిశగా ఆలోచించాలని రైతులు కోరుతున్నారు.

# తిరుమలతిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామినీ సుప్రభాత సేవలో దర్శించుకున్న చుక్కాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పద్మ



**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 29.** మంగళవారం ఉదయం 3:45: నిమిషాలకు తిరుమల వెంకటేశ్వర స్వామి యొక్క సుప్రభాత సేవలో తన పెళ్లిరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదాలు పొందడం జరిగింది తాను గత పది సంవత్సరాలుగా తన పెళ్లిరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి యొక్క సేవలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను నా కుమారుని యొక్క ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆమె స్వామి వారిని వేడుకున్నారు స్వామి వారి సుప్రభాత సేవదర్శనంఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిందని శ్రీవారిఆలయం యొక్క ధ్వజస్తంభ దర్శనం మహా అద్భుతం అని ఆమె పేర్కొన్నారు గ్రామ ప్రజలు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ఆమె స్వామి వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టం

– భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం – తప్పుచేసే అధికారులకు చట్టం ద్వారానే చర్యలు

– లింగంపేట్ సభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ఎల్లారెడ్డి (లింగంపేట్ )ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కరానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భూభారతి అవగాహన సదస్సులో భాగంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం పైలెట్ మండలంగా ఎంపికైన లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ. దేశంలోని 18 రాష్ట్రాలకు అధికారులను పంపించి అక్కడ అమలయ్యే రెవిన్యూ అంశాలను పరిగణలోకి తీసుకుని భూ భారతి చట్టాన్ని 9 నెలల మేథోమధనం తర్వాత మేధావుల సూచనలు, సలహాలతో అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలైతే తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని నాటి ప్రబుద్దులు బిల్లు పాస్ కాకుండా చూసారన్నారు. నాటి చట్టానికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమి లేవని, దొరకు ఏది అనిపిస్తే అదే రూల్ అమలు చేసారని విమర్శించారు. భూ భారతి 2020 చట్టం భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రూపొందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాకు ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సూచన మేరకే లింగంపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్రంలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్, ఆర్డీఓ, ఏ రెవెన్యూ అధికారి అయినా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే రెవిన్యూ పరిధిలోనే సమస్య పరిష్కరిస్తారన్నారు. నాడు విఆర్ఓ, వీఆర్ఏ లు చెప్పినట్టు వినలేదని అర్ధరాత్రి గట్టుమీద వదిలేసారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులను పది, పదిహేను రోజుల్లోనే నియమిస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 380 మంది సర్వేయర్ల మాత్రమే ఉన్నారని, కొత్తగా 6 వేల మంది సర్వేయర్లను పెట్టబోతున్నామన్నారు. భవిష్యత్తులో భూముల అమ్మకాల విషయంలో ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ చేసే అంశాన్ని చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తమ ప్రభుత్వం చేస్తుందని దొరకు కన్నీళ్లు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, రాజీవ్ యువ వికాసం ద్వారా జిల్లాకు మూడు నాలుగు వేల మంది యువతకు 50 వేల నుంచి 5 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇస్తున్నామన్నారు. వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రతి పేదోడి కష్టం తీర్చేలా, హామీలు అమలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశానికి రోల్ మోడల్ గా ఉండేలా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పు చేస్తే భూభారతి చట్టం ద్వారానే చర్యలు తీసుకునేలా చట్టాన్ని రూపొందించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మదన్మోహన్రావు మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు రైతులు ఎన్నో వర్గాల అభిప్రాయాలు ఆలోచనలు మేరకు ఈ చట్టం తయారు చేశారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాధ బైనామ దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. లి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జాయింట్ కలెక్టర్, ఎల్లారెడ్డి అర్డీఓ మన్నె ప్రభాకర్, లింగంపేట్ తహసిల్దార్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో బీఆర్ఎస్ జండా పైపు చోరీ




**మాచారెడ్డి ప్రజాజ్యోతి న్యూస్ ఏప్రిల్ 29:** చుక్కాపూర్ బిఆర్ఎస్ జండా ఆవిష్కరించి మేము వెళ్ళగానే జండా పైపును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకుపోయారని ఈ విషయంపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బిఆర్ఎస్ కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కాపూర్ లోని 10 వ వార్డు వినాయక నగర్ ఇందిరానగర్ బి ఆర్ఎస్ నాయకులము తెలంగాణ రాష్ట్ర 25 వ రజతోత్సవ సభకు వెళ్లే ముందు జండా ఆవిష్కరణ చేసి చలో వరంగల్ కార్యక్రమానికి వెళ్లడం జరిగినదన్నారు రాత్రి కామారెడ్డికి వచ్చి సోమవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు తీన్ చౌరస్తా వద్దకు వెళ్లి తెలంగాణ జెండాను చూసేసరికి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆ జెండా పైపు లేకపోవడంతో మా కార్యకర్తలను విచారణ చేసిన అనంతరం ఎవరు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది అన్నారుసోమవారం ఉదయం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. కావున జండా పైపును దొంగలించిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరడం జరిగిందని పేర్కొన్నారు

## పెళ్లి రోజు నాటేను మొక్క

జగదేవపూర్: ఏప్రిల్29(ప్రజాజ్యోతి)
మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఛాలెంజ్ హరితసేనలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ అనిల్ మొగిలి ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలంలో కేంద్రంలో



పడిదం జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, రాజాపేట కనకలక్ష్మి చంద్రం వివాహావార్షికోత్సవ శుభ సందర్భంగా బుధవారం వాళ్ల ఇంటి అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటలని ఈ సమాజానికి మొక్కలు పెంచడం ఎంతో అవసరం అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలన్నా, మన ప్రకృతి ని కాపాడాలన్న మొక్కలు పెంచి వాటిని కాపాడాలని అన్నారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగదేవపూర్ తహాశీల్దారుగా నిర్మల

జగదేవపూర్: ఏప్రిల్29(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండల తాసిల్దార్ గా మంగళవారం నిర్మల బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ బదిలీపై వెళ్లగా వెళ్లారు మంగళవారం నూతన తాసిల్దార్ గా నిర్మల



10వ బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు రెవిన్యూ సేవలు అందించడంతో జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## ఆరోగ్యం, ఆదాయం రెండూ కాపాడే 'రుతుప్రేమ'

### రుతుప్రేమ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించిన డిపిఓ దేవకీ

కోహెడ, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):
మహిళల ఆరోగ్య పరిరక్షణకు కీలకమైన "రుతుప్రేమ" కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీ




దేవి మాట్లాడుతూ, రుతుచక్రం లేకుండా మానవ జీవనం లేదు. మహిళల ఆరోగ్యం కాపాడడంతో పాటు వారికీ ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అన్నారు.ఈ సందర్భంగా మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్ ల వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కెమికల్స్ కలిగిన ప్యాడ్స్ ఆరోగ్యానికి హానికరమే కాకుండా, పర్యావరణానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు.మెన్ స్ట్రువల్ కప్స్ 8%-%10 సంవత్సరాల పాటు వాడవచ్చని, వీటి వినియోగం ద్వారా ప్రతి మహిళ ఏటా సుమారు రూ.1200 వరకు ఆదా చేసుకోవచ్చని ఆరోగ్యం, ఆదాయం రెండూ కాపాడే 'రుతుప్రేమ' అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ కోఆర్డినేటర్ అమీనా, ఇంచార్జి ఎంపీఓ శోభ, మహిళా పంచాయతీ కార్యదర్శులు నిహారిక, నజియా, వివోఏలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు ఉచితంగా మెన్ స్ట్రువల్ కప్స్ పంపిణీ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

జగదేవపూర్: ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలం అలి రాజ్ పేటకు చెందిన కర్రే యాదగిరి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి రమ్య రవి, ఉ



పసర్పంచ్ రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జూడో శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: తాటిపాముల ప్రవీణ్

కోహెడ, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):
జిల్లాలోని బాలబాలికల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు జూడో క్రీడ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడింది. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో, మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ శిబిరం మే 1 నుండి 31 వరకు నిర్వహించబడనుంది. కోహెడ మండలంలోని



బస్వాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిబిరం జరగనుంది. శిక్షకుడు చామంతుల భరత్ పర్యవేక్షణలో 14 సంవత్సరాలలోపు ఉన్న బాలబాలికలకు జూడో క్రీడా నైపుణ్యాలు నేర్పబడతాయని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపాముల ప్రవీణ్ తెలిపారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

జగదేవపూర్,ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)
అంతర్జాతీయ కార్మిక దీక్షా దినం మే డే కార్మిక దినోత్సవాన్ని జగదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ గ్రామాన సిఐటియు ఎర్ర జెండా లని ఎగుర వేయాలని, ప్రదర్శనలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండల సిఐటియు కమిటీ సమావేశం మండల కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా మేడే కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 లో పనిగంటలు తగ్గించాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని పోరాటం నిర్వహించిన ఫలితంగా 1917లో మొదటిసారిగా రష్యాలోని కార్మిక వర్గ ప్రభుత్వం 8 గంటల పని విధానం అమలు చేసిందని అనంతరం ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేశారని ప్రపంచ దేశాలు అమలు చేశాయని అన్నారు. కానీ నేడు బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి 12 గంటల పని విధానం అమలు చేయాలని కోడు లు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రతి పరిశ్రమలు ఇష్టానుసారంగా నడిపే విధంగా



సంక్షేమ పథకాలు తొలగించే విధంగా వేతనాల కోడు, వృత్తి, ఆరోగ్య భద్రత కండిషన్స్ కోడ్, సాంఘిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్ రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంచాలని కనీస వేతనం లో చట్టం చెబుతున్న అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం చట్టాల సందర్భంలోనే ప్రభుత్వాలు యజమాని వైపు ఉంటూ కార్మిక శాఖ తమకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తుందని అన్నారు పరిశ్రమలో కనీస భద్రత ప్రమాణాలు పాటించడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు నోచుకోలేదని అన్నారు. వేతనాలను వెంటనే పెంచాలని కార్మికులకు నష్టం చేసే కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, హమాలీ, భవన నిర్మాణం ట్రాన్స్పోర్ట్ అసంఘటిత రంగ కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలని ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మే 1 న జరుగు జెండా ఆవిష్కరణలో కార్మిక వర్గం పాల్గొనాలని, ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మరాఠి కృష్ణమూర్తి, లోకుల నర్సింలు, యాదయ్య , చిత్తయ్య, బాలక్ష్మి, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ నర్సాపూర్‌లో సమస్యల జాతర

- అధ్వాన్నంగా మురికి కాల్వలు
- నిలిచిన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు
- శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల
- నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం
- ప్రారంభానికి నోచుకోని పంచాయతీ భవనం
- పట్టించుకోని అధికారులు

జగదేవపూర్: ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)
ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. జగదేవపూర్ మండలంలో తిగుల్ నర్సాపూర్ గ్రామంలో పలు సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. మురికి కాల్వలు అధ్వాన్నంగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. మురికి కాల్వలు లేక రోడ్డు పక్కన మురుగు కుంటలుగా మారుతున్నాయి. దీంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుసార్లు మురికి కాల్వలు నిర్మించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. యువకులు, విద్యార్థులు క్రీడలు ఆడుకోవడానికి వీలు లేకుండా పడావుగా ఉంది. క్రీడా పరికరాలు తుప్పు పడుతున్నాయి. పిచ్చి గడ్డి పెరిగి దర్శనమిస్తుంది. క్రీడా ప్రాంగణాన్ని పట్టించుకోనే నాథుడే కరువయ్యాడు.

### అసంపూర్తిగా ఫంక్షన్ హాల్

గ్రామంలో పేదలకు కల్యాణ మండపం సేవలు అందించాలని లక్షలు ఖర్చు చేసి ఫంక్షన్ హాల్




నిర్మించారు. కల్యాణ మండపం నిర్మాణం పూర్తి చేసిన ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉంది. బోజనశాల గది నిర్మాణ పనులు బెస్మిట్ స్థాయిలోనే నిలిచిపోయాయి. నాలుగైదు ఏళ్లుగా ఫంక్షన్ హాల్ అసంపూర్తిగా ఉండిపోతుంది. దీంతో పేదలకు కల్యాణ మండపం సేవలు అందక ప్రయివేట్ కల్యాణ మండపాలకు వేలు ఖర్చు చేస్తూ అప్పుపాలు అవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

### శిథిలావస్థలో బడి

గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉన్నది. పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 30 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి. రెండు గదులు ఉండగా గత కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన భవనం పూర్తిగా కూలేస్థితిలో ఉండడంతో ఆ భవనంలో తరగతులు నిర్వహించడం లేదు. మరో భవనంలో ఒకటి నుండి ఐదు తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆ భవనం కూడా పైకప్పు పెంచులూడుతూ ఇనుము చువ్వలు తేలి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం ఆ భవనం కూలేస్థితిలో ఉంది. కొత్త ఏడాదికి విద్యార్థులకు పాత సమస్యలే పునరుత్తమవుతాయా లేదా పాఠశాలలు భవనం కూల్చి నూతన భవనం ప్రారంభిస్తారా వేచి చూడాలి.

### ప్రారంభానికి నోచుకోని పంచాయతీ భవనం

గ్రామంలో గత కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నది. దీంతో గత ప్రభుత్వం నూతన పంచాయతీ నిర్మాణ కోసం నిధులు మంజూరు చేసింది.







నూతన గ్రామపంచాయతీ భవనం పూర్తయి నెలలు గడుస్తున్న నేటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో అధికారులు పంచాయతీ సిబ్బంది పాత భవనంలోని విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్ధరాత్రి వేళల్లో అక్రమ మట్టి రవాణా సంబంధిత అధికారుల చోద్యం...

### - అధికార పార్టీ నాయకులతో మట్టి మాఫియా దందా
### - అధికారులకు చట్టాలు చుట్టాలుగా మారినాయని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు

మనోహరాబాద్, ఏప్రిల్ , 29 ( ప్రజా జ్యోతి )
అర్ధరాత్రి పూట యదేచ్చగా ఇష్టారాజ్యంగా మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి స్థానిక రెవెన్యూ



అధికారులను చేతుల పట్టుకొని అక్రమ మట్టి రవాణా చేస్తుంటే చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా ముప్పిరెడ్డిపల్లి, కళ్ళకల్, కూచారం, గ్రామాలలో రాత్రి వేళల్లో టిప్పర్ లారీలతో ప్రభుత్వ ఆనమతి లేకుండా అక్రమ మట్టి రవాణా చేస్తుంటే మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తి కావడంతో అధికారులు చట్టాలేమా చుట్టాలు ఈయన మట్టి తరలించే వ్యక్తి కూడా మా చుట్టమే ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క టిప్పర్ లారీ మట్టి ధర 4వేల రూపాయలు పలకగా దళారులుగా వ్యవహరిస్తున్న మట్టి మాఫియా దారులు అధికారులను చేతుల పెట్టుకొని ఇష్టానుసారంగా అక్రమ మట్టి రవాణా చేస్తుంటే గుడ్డి గుర్రం పళ్ళు తోముతో మాకేం తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అక్కడక్కడ అక్రమ మట్టి రవాణా చేస్తుంటే రెవెన్యూ అధికారులు టిప్పర్ లారీలను సీట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఈ వ్యక్తి అధికారులకు చట్టం కంటే చుట్టం అని భావిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. చిత్తశుద్ధి లేని అధికారులు జీతాలు సరిపోక బత్యాల మీద ఆధారపడి పలు హెూటల్ నన్ను సెటిల్మెంట్లు చేసుకుంటూ వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని సంబంధిత అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు విమర్శిస్తున్నారు. కొందరు అధికార పార్టీ నాయకులు దగ్గరుండి అధికారులను భయపెడుతూ మాదే రాజ్యం మాదే ఇష్టం అంటూ మట్టి మాఫియా దందా దారులకు వత్తాసు పలుకుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని మట్టి మాఫియా దారులు చెబుతున్నారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్.

### రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టిన రైతులు.

వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29:
అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,



తూకం వెయ్యడం పూర్తిగా మరిచిపోయారంటూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన వెల్దుర్తి మండలంలోని ఉప్పు లింగాపూర్ గ్రామ రైతన్నలు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వెల్దుర్తి %-% మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా బస్సులు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో ధాన్యం కోతలు ప్రారంభమై నెలరోజులు గడుస్తుందని ఈనెల 17న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు కొనుగోలు చేపట్టడం పూర్తిగా మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి ధాన్యం కుప్పలపై రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న టాపర్లు పూర్తిగా చినిగిపోయి మళ్లీ కొత్తవి కొనుక్కునే దుస్థితి రైతులకు ఏర్పడిందని కొంతమంది రైతులు టాపర్ల కిరాయిలు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా మండిపడ్డారు.అకాల వర్షాలు ఈదురుగాలులతో ధాన్యం తడిసి ముద్దవుతుందని, తిండి తిప్పలు లేకుండా రాశుల వద్దే కాపలా ఉండాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని వాపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, సహకార సంఘం సిబ్బంది గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి గ్రామం నుండి వెళ్లిన హమాలీలను వెనక్కి రప్పించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

## మంగళ ట్యూబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో లీగల్ అవేర్నెస్ క్యాంపు

జహీరాబాద్, ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి న్యూస్)
నియోజకవర్గ జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో మంగళ ట్యూబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో లీగల్ అవేర్నెస్





క్యాంపును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్ నిర్వహించి అక్కడ పనిచేస్తున్న కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కనీస వేతన చట్టం, పని ప్రదేశాల్లో భద్రత, పని ప్రదేశాల్లో మహిళల లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై వివరించారు. ఉచిత న్యాయ సేవా సహాయం పై అవగాహన కల్పించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, కంపెనీ కార్మికులు మరియు యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న పదో తరగతి ఫలితాలు

### -ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 29:
పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫలితాల




విడుదలకు తెలంగాణ విద్యాశాఖ ఎట్టకేలకు ముహూర్తం ఖరారు చేసిందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 30వ తేదీన మధ్యాహ్నం 1గంటలకు ఫలితాలు విడుదల చేయనున్నారని, ఫలితాలను అధికారిక వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు అన్నారు. ఇక ఈసారి పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్స్‌తో పాటు గతంలో మాదిరి మార్కులను ఇవ్వనున్నారు. అలాగే, మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ కూడా ప్రకటించనున్నారు

# పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్
- మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్
- ఈఈ నరసింహ గౌడ్ కు కార్మికుల సమ్మె నోటీసు
- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి) :** సిఐటియు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ మంగళవారం మిషన్ భగీరథ ఈఈ నరసింహ గౌడ్ కు నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్, మండల కన్వీనర్ చందు నాయక్ మాట్లాడారు. మిషన్ భగీరథ స్కీమ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కార్మికులకు ఉరితాళ్ళుగా మారే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు ప్రభుత్వాన్ని మధ్య కంపెనీ కాంట్రాక్టర్ జోక్యం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లింపు, బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ బోనస్ వారంతపు సెలవు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక – ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పని బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ అధ్యక్షులు యాదయ్య, యూనియన్ రాష్ట్ర నాయకులు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ దర్గా, చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్ ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపినగర్, నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, దస్తగిరి, రవి, గఫుర్, అశోక్, రజాక్, ఖాజా, నాని, బాలస్వామి, చోటు, చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్,జగదీశ్, రాంచందర్, మహిళలు నిరూప, లక్ష్మి, కవిత, గౌసియా బేగం, స్వరూప రాణి,ఎల్లమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగనున్న వివాహ వేడుకల కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం

- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- నీటి సమస్యను పరిశీలించిన ఎంపీడీవో, అధికారులు
- జనాభా ప్రాతిపదికన నీటి పరిమాణం పెంచేలా కృషి





**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** తాడిపర్తి, మేడిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి మంచినీటి సరఫరా అధికారులతో కలిసి మంచినీటి సరఫరా తీరును పరిశీలించారు. మేడిపల్లిలో చాలావరకు నీటి వినియోగదారులు నల్లాలకు మోటర్లు బిగిస్తున్నారని మోటర్లు బిగించడంతో ఊరందరికీ సరిపడా నీళ్లు అందే అవకాశం ఉండదన్నారు. ఇందుకోసం నల్లాల వద్ద మోటార్లను బిగించవద్దని సూచించారు. ఎండలు మరింత జఠిలం అవుతున్న నేపథ్యంలో మంచినీటి వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తాడిపర్తిలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అద్దెకు తీసుకున్న ఓ ప్రైవేటు బోరును పరిశీలించారు. అనంతరం పలువురు గ్రామస్తుల్ని కలిసి నీటి సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జనాభా ప్రాతిపదికన నీటి సరఫరా సరిపోవడం లేదని సరఫరా పరిమాణం పెంచడానికి సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్ల వద్ద పరిమాణానికి తగ్గి పైపులు వేయడంతో నీటి సరఫరా తగ్గుముఖం పడుతుందని ఇందుకు అనుగుణంగా పైపుల పరిమాణం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మోటార్ల వద్ద, మంచినీటి సంపుల వద్ద సమస్యలు ఎక్కడ తలెత్తుతున్నాయో పరిశీలించామని సమస్యల్ని గుర్తించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ రాజు, ఎఈ సుభాష్, ఎఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీడీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్
- మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి

**తాండూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీడీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి సూచించారు. తాండూరు మండలం గోనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రైతులకు అందుబాటులో ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించిన వారం రోజుల్లో మద్దతు ధర ప్రకారం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నర్సింహ్మ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడే శ్రీనివాస్, డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్ రెడ్డి, కరీం, కిషోర్ గౌడ్, వెంకటయ్య, ఆనంద్, మల్లేష్, తుల్జప్ప, ప్రతాప్ మల్లరెడ్డి సతీష్ అనంతప్ప కేశవ రెడ్డి సంజీవ రెడ్డి కిష్టప్ప మొగుళప్ప రామప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ 21వ వార్షికోత్సవ పూజా" కార్యక్రమం


పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్



**షాబాద్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) :** షాబాద్ మండలంలోని పోలారం తండాలో మాజీ ఎంపిటిసి సభ్యులు వర్త్య మానెమ్మ లక్ష్మణ్ దంపతులు నిర్వహించిన" శ్రీకృష్ణ 21వ వార్షికోత్సవ పూజా" కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు వారితోపాటు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ,తిమ్మారెడ్డిగూడమాజీ సర్పంచ్ బేగారి ఆంజనేయులు నాయకులు సుభాష్ రెడ్డి ,చేవెళ్ల స్వామి, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, దయాకర్, సూర్య, రఫిక్, బాల్య నాయక్, కిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# ఏరులై పారుతున్న డ్రైనేజీ వ్యర్థాలు.. చర్యలేవి.?

◆ మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య ◆ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని పరిస్థితి ◆ సమస్య పరిష్కరించకపోతే ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తాం



**యాచారం, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఎక్కడ స్తంభించి పోకుండా పక్కగా చర్యలు చేపట్టాలన్న ఇందుకు విరుద్ధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి అస్తవ్యస్తంగా దయనీయంగా మారుతుంది. నానక్ నగర్లో ఓ వార్డులో మురికి నీటి వ్యర్థాలతో డ్రైనేజీలు పొంగిపోయి దుర్వాసనను వెలువరిస్తున్నాయని మాజీ సర్పంచ్ పెద్దయ్య తెలిపారు. ఏరులై పారుతున్న మురికి నీటి వ్యర్థాలతో ఇళ్లలో నుంచి అడుగు తీసి బయట పెట్టే పరిస్థితి లేదన్నారు. గత నెల రోజులుగా డ్రైనేజీల్లో మురికి నీటి వ్యర్థాలు ఏరులై పారుతున్నాయని విషయంపై చర్యలు తీసుకోవాలని కోరినా అధికారుల స్పందన కొరవడిందన్నారు. డ్రైనేజీల వ్యవస్థ అధ్వానంగా మారితే ఈగలు, దోమలు విజృంభించి ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తాయన్నారు. డ్రైనేజీల సమస్యను పరిష్కరించాలని అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజా పాలనలో పంచాయతీలో ప్రత్యేక అధికారులు ఉన్నారా.? లేరా.? అని ఆయన ప్రశ్నించారు. పంచాయతీల్లో సర్పంచులు లేకపోవడం వల్లే ప్రజలు తరచూ ఎదుర్కొనే సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అధికారుల దృష్టికి తీసుకెళ్తే నిర్లిప్తతతో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రెండు రోజుల్లో సమస్యకు పరిష్కారం లభించకపోతే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించక తప్పదని పేర్కొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

– ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకుని వచ్చాం – పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అలాగే జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అనాలోచితంగా తెచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని కేసీఆర్ ఎన్నో రకాలుగా అవమానించారని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది అంటే ప్రజలను దోచుకునే వారిగా గతంలో చిత్రీకరించారని అని అన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని తేవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని ప్రజలకు అందించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి–2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.

# పారిశ్రామిక రంగంలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం పని చేస్తుంది







– రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి – రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపుతో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ. 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం. జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జగ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి విస్తృతస్థాయి సమావేశానికి ఇన్చార్జిల్‌గా టిపిసిసి ప్రధాన కార్యదర్శులు పారిజాత నరసింహారెడ్డి, భాస్కర్ అదేవిధంగా ముఖ్య అతిథులుగా డిసిసి మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం దక్కుతున్నదని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర

# ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయి



బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి) :** ఇటీవల సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచెస్ పోటీలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో మెడల్స్ సాధించిన క్రీడాకారులుబిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానందమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను మెడల్స్ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మ రక్షణకు మాత్రమే యుద్ధకళలను ప్రదర్శించినట్లయితే విద్య సంపూర్ణంగా పూర్తి చేయగలమని, అదేవిధంగా గురువుల పట్ల కూడా అంతే వినయంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళ చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుడోకాయ్ వ్యవస్థాపకుడు కామేశ్వరరావు కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్ రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ కుమార్, చాలా హరీ రామ్ చంద్ర శేఖర్, అంకుష్, వందన, సోహన్ వీర్, అనీల్, ప్రణీత్ రెడ్డి, కేశిరెడ్డి, వేదాన్ష్, నాగ సాయి, దేవ్ చరణ్, విశాల్, హరినాన్షి, త్రివేద్, దుర్గ, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే రానిది అంటు ఏమి ఉండదు

### విద్య ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది

జగిత్యాల, ఏప్రిల్29, ప్రజాజ్యోతి

స్వయం ఉపాధి చేసుకుంటూ బిడ్డని తాను కోరుకున్న విద్యను చదివిస్తున్న జగిత్యాల కు





చెందిన సాందరికారి ఉమ సురేష్ ల కూతురు సాందరికారి లహరి ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 468 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంకు జగిత్యాల జిల్లా ప్రథమ ర్యాంకు సాధించిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి విద్యార్థినిని అభినందించి సన్మానించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . విద్యా ఒక్కటే జీవితాన్ని ఉన్నత స్థాయి కి తీసుకువెళ్తుందని అన్నారు. విద్యార్థినీ లహరి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయి లో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు రాగుల రాజు,గొడిసెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం దశరథ రెడ్డి మృతి.

జగిత్యాల, ఏప్రిల్29 ,ప్రజాజ్యోతి

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చెర్మన్ దశరథరెడ్డికి సోమవారం రోజున గుండె పోటు



రావడంతో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు,దశరథ రెడ్డి చికిత్స పొందుతూ మంగళవారం రోజు ఉదయం మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి వర్యులు జీవనరెడ్డి వారి స్వగ్రామం అయిన జగిత్యాల రూరల్ తక్కళ్లపెల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ దశరథ రెడ్డి గుండెపోటుతో మరణించిన వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి .

## జ్యోతి క్లినిక్ సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:

పట్టణంలోని జ్యోతి క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డి.ఏం.హెచ్. ఓ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు అర్హత కలిగిన వైద్యులు లేకుండా రోగులకు చికిత్స లు చేస్తున్నారని నిర్ధారించి వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీజ్




చేశారు. అక్రమంగా క్లినిక్ నిర్వహిస్తున్నవారిని పోలీసులకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ గుర్తింపు లేకుండా , అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా చికిత్సలు అందిస్తున్న వాటిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వైద్యధికారి ప్రమోద్ హెచ్చరించారు.ఈ తనిఖీలలో జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఐ సమక్షంలో స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీలు

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :**

పట్టణంలోని పోలీస్ స్టేషన్, పాత బస్టాండ్, బస్ డిపో ల వద్ద సీఐ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్, బస్ డిపోలలో భద్రపరచామని సి ఐ అనిల్ కుమార్ తెలిపారు. వాహనదారులు తమ యొక్క సరైన వాహన పత్రాలను తీసుకువచ్చి చాలానా చెల్లించి తీసుకు వెళ్లగలరని సీఐ అన్నారు. పట్టణంలో మూడు ప్రాంతాలలో ఒకేసారి వాహనాల తనిఖీలు నిర్వహించడంతో వాహనదారులు కంగు తిన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లు పి.కిరణ్ కుమార్, రాజు నాయక్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మపురికి ల్యాండ్ మార్క్ గా ఉన్న చింతామణి చెరువు కట్టను హైదరాబాద్లో ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తాం

### గోదావరి నుండి చింతామణి చెరువులో నీటిని నింపడానికి ఉన్న పైప్ లైన్ మరమ్మతులు చేయిస్తాం

### ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (ఏప్రిల్ 29)ప్రజా జ్యోతి :

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో



మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5 వ వార్డు, 13 వ వార్డుల్లో అధికారులు,మండల నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో మున్సిపల్ సపాయి సిబ్బంది 6నెలలు గా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న విషయం లో అడిషనల్ కలెక్టర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారం చూపడం జరిగింది.త్రాగు నీరు,డ్రైనేజీ,విద్యుత్తు వంటి తదితర సమస్యల పైన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా



విప్ మాట్లాడుతూ ధర్మపురి మున్సిపాలిటీలో మంగళవారం రోజు 5,13 వార్డుల్లో పర్యటించి వార్డు సమస్యలను స్వయంగా అడిగి తీసుకోవడం జరిగింది.ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,నీటి అవసరం ఎక్కడైనా ఉంటే నూతనంగా బోర్వెల్స్ కూడా వేయించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంతానికి నీటిని అందించడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందనీ,ధర్మపురికి ల్యాండ్ మార్క్ గా ఉన్న చింతామణి చెరువు కట్టను హైదరాబాద్లో ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేస్తామని,గోదావరి నుండి చింతామణి చెరువులో నీటిని నింపడానికి ఉన్న పైప్ లైన్ మరమ్మతులు చేయిస్తామని,సాయంత్రం వాకింగ్ చేసే వారికి లైట్లు,ఓపెన్ జిమ్ వంటి సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని,ప్రజల ద్వారా ఎన్నుకోబడిన నాయకుడు ప్రజా సమస్యలు పరిష్కారం చేసినప్పుడే ప్రజలు ఆ నాయకుడిని నమ్ముతారని,గోదావరిలో మురికి నీరు చేరకుండా సివరెజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా 17 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందనీ,ధర్మపురికి శాశ్వత మంచి నీటి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ విజయవంతం: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 29, ( ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో విలేకరుల సమావేశం.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ బ్రహ్మాండంగా విజయవంతం అయిందన్నారు.25 సంవత్సరాల రజతోత్సవ సభ కు భారీ ఎత్తున హాజరైన విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు, లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.సభకు ఎన్ని ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించినా సభను సూపర్ డూపర్ సాధించడం జరిగిందన్నారు.ప్రభుత్వం పైన, అలాగే ముఖ్యమంత్రి వ్యతిరేకంగా విధానాలపై విసిగిపోయి, కెసిఆర్ పై అభిమానం తో సభకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు.బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల అడుగు పెట్టిన సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహించామని,ఈ రజతోత్సవ వేడుకలు సంవత్సర కాలం జరపాలనే ది కేసిఆర్ ఆలోచనలు,ఇది మా పార్టీకి సంబంధించినదని అన్నారు.ఈ సభ పూర్తికాకముందే ప్రభుత్వంలో ఉన్న కొంతమంది మంత్రులు సభ విజయవంతం అవడంతో వారి అక్కసును వెళ్లగక్కారు.ఒక మంత్రి స్థాయిలో ఉన్న వారు ఇలా మాట్లాడటం సరికాదన్నారు.మీ పార్టీ మీ ప్రభుత్వం చేతనైతే ఇంతకంటే గొప్పగా సభను నిర్వహించండి, మీ వెనుక ప్రజలు వస్తరా రారా మీరు తేల్చుకోవాల్సిన విషయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సభను విజయవంతం అయిందని మేము చెబుతున్న విషయం కాదు, ప్రభుత్వంలో పని చేస్తున్న ఇంటెలిజెన్స్ వర్గాలే, ఇలాంటి సభ నాభూతో భవిష్యత్తు అని, దేశంలోనే ఏ రాజకీయ పార్టీ



ఇలాంటి గొప్ప సభ ఎవరు జరపలేదని నిర్ధారించారని గుర్తు చేశారు.అలాగే రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రజల యొక్క వాయిస్ కూడా ఆవిధంగా ఉంది.కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు, ఇచ్చిన వాగ్దానాలపై ప్రజా గొంతుకై ప్రశ్నించారని అన్నారు.అలాగే ధర్మపురి ఎమ్మెల్యే గా వ్యవహరిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం లో విప్ ఉన్నారు.ధర్మపురి నియోజకవర్గానికి మంజూరు అయిన అగ్రికల్చర్ కళాశాల తరలి పోకుండా కాపాడే బాధ్యత మీపై ఉందన్నారు.మానకొండూర్ ఎమ్మెల్యేకు ఈ అగ్రికల్చర్ కళాశాల అవసరం ఉంది, కానీ ధర్మపురి ఎమ్మెల్యే ఈ కాలేజీని మానకొండూర్ బెజ్జంకి కి దారాదత్తం చేయడం జరుగుతుందని ఎద్దేవా చేశారు.ధర్మపురి నియోజకవర్గం ప్రజలు లేరా.నిజంగానే ప్రభుత్వంలో నువ్వు ఉన్నతమైన స్థానం లో ఉన్నావు కాబట్టి మంచి అవకాశం జగిత్యాల జిల్లా విద్యార్థులకు ఏదైనా మరో ఇన్స్టిట్యూషన్ తీసుకొచ్చే ప్రయత్నం చేయాలి, కానీ మంజూరు అయిన అగ్రికల్చర్ కళాశాలను వేరే ప్రాంతానికి అప్పచెప్పడం సరియైనది కాదని హితవు పలికారు.ఈ విషయాలు ఎవరికీ తెలియదు కాబట్టి లోపల లోలపనే ఇద్దరు ఎమ్మెల్యేలు మాట్లాడుకొని ఈ కళాశాలను మానకొండూర్ నియోజకవర్గానికి దారాదత్తం చేసే ప్రయత్నం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోకి మంజూరు అయిన బిఎస్సీ అగ్రికల్చర్ ఉమెన్స్ కాలేజీ ఉండి తిరగాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దీనిపైన ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.లక్ష్మణ్ కుమార్ ధర్మపురి ఎమ్మెల్యే గా ఉన్నారు ఈ కాలేజీని కాపాడ బాధ్యత మీకున్నది.మానకొండూర్ ఎమ్మెల్యేకు ఈ కాలేజీ కావాలని ఎంత ఆరాటం ఉండదో, నీకు మంజూరు అయిన అగ్రికల్చర్ మహిళల కళాశాలను కాపాడాల్సిన ఆరాటం ఉండాలని ఆయన సూచించారు.మా స్వంతం ప్రయోజనాల కోసం అడగడం లేదని నియోజకవర్గంలో ఉన్న యువతీయువకుల కోసం అవకాశాల కోసం తీసుకువచ్చిన కాలేజీని కాపాడే బాధ్యత లక్ష్మణ్ కుమార్ ఉందన్నారు.అలాగే వరంగల్ సభలో కెసిఆర్ డిమాండ్ చేసింద్రు పోలీస్ వ్యవస్థ నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ పేరిట పోలిస్ వ్యవస్థ నిర్వహిస్తున్న మూకుమ్మడి ఎన్ కౌంటర్ లు ఉన్నాయో 15 రోజుల నుంచి కోవర్ట్ ఆపరేషన్ జరుగుతున్నదో దీన్ని తక్షణమే ఆపాలని ఈ వేడుక ద్వారా డిమాండ్ చేస్తున్నాం, ప్రజాస్వామ్య వ్యవస్థ ఇది సరియైనది కాదు, వారు దేనికోసం పోరాటం చేస్తున్నరో తెలుసుకొని చర్చల ద్వారా పరిరక్షించాల్సిన అవసరం ఉంది.ఈ ఊచకోత ఆపాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## కారు ప్యాసింజర్ ఆటో డి నలుగురికి గాయాలు ఆస్పత్రికి తరలింపు

కోనరావుపేట: ఏప్రిల్.29(ప్రజా జ్యోతి)

కారు ప్యాసింజర్ ఆటో ఢీకొన్న ఘటనలో నలుగురు వ్యక్తులకు గాయాలైన సంఘటన కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేటకు చెందిన ముధంశెట్టి శివ అనే వ్యక్తి కారులో మామిడిపల్లి గ్రామానికి పని నిమిత్తం వస్తున్నాడు ఇదే క్రమంలో వల్లంపల్లి గ్రామానికి చెందిన పలువురు తమ ప్యాసింజర్ ఆటోలో ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామ ఎల్లమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్నారు. ఈ తరుణంలో అతివేగంగా కారు నడుపుతున్న శివ మామిడిపల్లి నిజామాబాద్ గ్రామాల మధ్యలో ప్యాసింజర్ ఆటోను బలంగా ఢీకొట్టాడు దీంతో ఆటోలో ఎనిమిది మంది ఉండగా అందులో కుంట పద్మ గాండ్ల జ్యోతి అమృత దేవక్క అనే మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి అక్కడికి చేరుకున్న పలువురు ప్రభుత్వ అంబులెన్స్ కి సమాచారం అందించడంతో గాయాలైన క్షతగాత్రులను సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు విషయం తెలుసుకున్న కొనరావుపేట పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు






## లక్ష్యం మేరకే ఉపాధి హామీ పనులు చేపట్టాలి

కోనరావుపేట: 29 (ప్రజా జ్యోతి)

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకే పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలని ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు మండలం లోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఉపాధి హామీ పనుల వివరాలను పరిశీలించారు పథకం కింద మంజూరైన పనులు సంబంధించి ఉపాధి హామీ పనులు చెల్లింపు వివరాలు సమీక్షించి అన్ని వివరాలు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు ఉపాధి హామీ నిధుల్లో 60 శాతం వ్యవసాయ అనుబంధ పనులు కేటాయించాలని అన్నారు మాస్టర్ రోల్ ను పరిశీలించి అన్ని రిజిస్టర్ స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పనులు పురోగతి చెందిన వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్కు తెలిపారు అలాగే ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఓ ఆర్ ఎస్ ఎస్ అందుబాటులో ఉంచాలని తెలిపారు అతని వెంట టెక్నికల్ అసిస్టెంట్ రాజు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ మెట్లు రమేష్ శేఖర్ వెంకటేశ్వరరావు ఉన్నారు



# పకడ్బందీగా, పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)

భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని,గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.సైదాపూర్ మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం కళ్యాణమండపంలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులకు మంత్రి హాజరయ్యారు.మొదటగా సైదాపూర్ మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, కళ్యాణమంటపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇదే మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి



భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తిరిగి ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగిస్తామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దఫదఫాలుగా పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో తాగు, తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమనిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు. రెండచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చని తెలిపారు. కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుధాకర్, డీసీఓ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు రమేష్, మంజుల, ఎంపిడీవో యాదగిరి పాల్గొన్నారు.

# నేడు హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష,ధర్నా జయప్రదం చేయండి

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ

సత్తుపల్లి ఏప్రిల్29 ప్రజా జ్యోతి.
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, వైద్య సౌకర్యాలు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సింగరాణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జరుగు నిరసన దీక్ష ,ధర్నా ను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) అనుబంధం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పీ ఎస్ సి డబ్ల్యూ యు) సింగరేణి కాంట్రాక్ట్ కార్మికల సంఘం (ఎస్ ఎస్ సి కె ఎస్) ఆధ్వర్యంలో కిష్టారం ఓసి, సమంత క్యాంప్ లో ప్రచారం నిర్వహించి గ్రూప్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అమర్లపూడి శరత్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి మధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక పెద్ద పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ




సంస్థ అయినా సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను నిరంతరం దోపిడీ చేస్తున్నారని, కార్మిక చట్టాలను సింగరేణిలో అమలు కానీయటం లేదని, కోల్ ఇండియా ఒప్పందం రావలసిన హై పవర్ కమిటీ వేతనాలను సైతం అమలు చేయట్లేదని వారు అన్నారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ,లాభాలు సంపాదిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఒక్క పైసా కూడా పెరగలేదని,ఈ క్రమంలో సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యమై కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష, ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని,దీనికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రవి, వెంకటేష్,కట్ల ప్రసాదు,గిగా సురేష్, ప్రకాష్,నాగేష్, శ్రీనివాస్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లిని అభినందించిన మల్లూరి

సత్తుపల్లి ఏప్రిల్29 ప్రజా జ్యోతి.
నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, గంగారం గ్రామానికి చెందిన



గోళ్ళ కళాధర్ కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాదరు. వారికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జ్యోతి అమూల్య ఇటీవల పరీక్షలు రాసినారు. ఈ పరీక్షల్లో ఆమెకు 1000 మార్కులకు గాను993 మార్కులు వచ్చాయి. ఇలాంటి మార్కులు ఆర్యవైశ్యుల కుటుంబం లో రావటం అదృష్టమని, ప్రముఖ వ్యాపారవేత్త మల్లూరి సూర్యనారాయణ ఆమెను ఘనంగా శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. మంచిగా చదువుకోవాలని, ఉన్నత స్థాయిలో చేరుకోవాలని,నా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని హామీ ఇచ్చారు. పేదరికం ఉన్న లెక్కచేయకుండా ఇంత మంచి మార్కులు సంపాదించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సరబు శివనాద్ ప్రభు, సెక్రెటరీ గోళ్ళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అడపా రవి కుమార్, రాము ఉన్నారు.

## జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 16 డివిజన్ లో గార్బేజ్ రోడ్ మీద వేసినందుకు గాను మున్సిపల్ అధికారులు 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. 41 డివిజన్ మమతా రోడ్లు ఖాళీ ప్లాట్స్ యజమానికి వారి ప్లాట్ శుభ్రం



చేసుకోమని చెప్పిన చేయకుండా మొత్తం చెత్త తో నిండి ఉన్నందున వారికి 1000 రూపాయలు జరిమానా విధించి ప్లాప్ ని శుభ్రం చేసి అక్కడ చెత్త వేయరాదు అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. 49వ డివిజన్ లో కన్స్ట్రక్షన్ మెటీరియల్ కాలువ లో పడి వాటర్ పోకుండా డివిజన్ ప్రజలకి ఇబ్బంది కలగడంతో ఆ బిల్డింగ్ యజమానికి1000 రూపాయలు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

రఘునాధపాలెం ప్రజా జ్యోతి:
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు ఈరోజు పరికల బోడు తండ, గ్రామంలో మండల నాయకులు



ధరావత్ రామ్మూర్తి మంగీలాల్ ఆధ్వర్యంలో మంగళవారం లబ్ధిదారుడైన బానోత్ నరేష్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇవ్వడం జరిగింది నరేష్, మాట్లాడుతూ. ఈ ప్రజా ప్రభుత్వంలో మాలాంటి పేద వాళ్లకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అవసరమని అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేయడం జరిగింది .ఇలాగే గ్రామ నాయకులు కూడా మాలాంటి పేద వాళ్లకు అండదండగా ఉండాలని చెప్పడం జరిగింది

## మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

**మే డే సందర్భంగా గ్రామ గ్రామాన అరుణ పతాక ఆవిష్కరణలు సభలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం , ఏప్రిల్ 29 , ప్రజాజ్యోతి :
గ్రామ గ్రామాన మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి సభలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు మేడే వారోత్సవాలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన మే డే సూచికగా అరుణ పతాక ఆవిష్కరణలు సభలు నిర్వహించి మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ




సంవత్సరం జరగబోయే మేడే ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన గుర్తు చేశారు. చికాగో పోరాటంలో సాధించిన ఎనిమిది గంటల పని విధానం అనాడు జాతీయోద్యమంలో భాగంగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నింటిని నాశనం చేసే కార్మికులను బానిసలుగా తయారు చేసే విధానాలు పాలక ప్రభుత్వాలు ముందుకు తీసుకొస్తున్న సమయంలో మేడే ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కార్మిక వర్గానికి తెలియజేసి పాలకవర్గాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడడానికి సన్నద్ధం చేసే విధంగా మేడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు మద్దతుగా వాడవాడన మేడే ఉత్సవాలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కార్మిక పోరాటానికి దిశ నిర్దేశం చేసే విధంగా కార్యాచరణ ఉండాలని అందుకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట: మేయర్ నీరజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
ద్దపీట వేశారనిలి ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపరు.రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావులి సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ నీరజలి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్‌లి తో కలిసి ఇంటింటికి తిరిగి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం 17 వ డివిజన్ శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు సత్య సాయిబాబా గుడి ఆర్చి దగ్గర ప్రారంభమైయింది. 31, 33,34 , 47, 48డివిజన్ ల్లో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావులి సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. పనుల ఒత్తిడి కారణంగా తుమ్మల కార్యక్రమానికి రాలేకపోయారని మంత్రి సూచనల మేరకు తామీ కార్యక్రమం నిర్వహించామని నీరజ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు,శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారని యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలియజేశారులి. కార్యక్రమంలో.. ఎఎంసీ డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ,ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్ కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య, బెడదమ్ సత్యనారాయణ , నాలం సతీష్ దానాల వెంకటరమణ, , లక్కీ ఉపేందర్ సాధు శంకర్,, నల్లపు శ్రీనివాస్ , లింగం పల్లి సైదులు, బాలిని శ్రీనివాస్, తురక వీరభద్రమ్, గెల్లా కృష్ణవేణి, పిడుగు మల్లికార్జున్ పిడుగు ఉపేందర్ , బొమ్మగాని సైదులు, రేగు,, లింగస్వామి,జానీ సురేషు పుల్లయ్య ఎస్.కె జాకీర్ , ఎస్.కె యూసఫ్, %జాని% జానీ ఎస్.కె పాషా, భూమా నాగరాజు,నాగవరపు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## నేను ఒక ఎమ్మెల్యేని నాకెందుకు చెప్పలే

**సారీ సార్ అధికారులు పద్ధతి మార్చుకోవాలి**

**మంత్రి తుమ్మల ఎదుట ఆక్రోసం వెళ్లగక్కిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

అశ్వరావుపేట, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :
ఈ నియోజకవర్గంలో నేను ఒక ఎమ్మెల్యే ని అని మీకు తెలుసా తెలియదా... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన గురించి నాకెందుకు చెప్పలేదు. అధికారులు పద్ధతి మార్చుకోవాలి. సారీ సార్ ఈ



విషయంలో క్షమించేది లేదు. అంటూ అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారుల మీద విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం హాజరవుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎదుటే మంత్రి వస్తున్నారని ముందస్తు సమాచారం నాకెందుకు ఇవ్వలేదు .అంటూ ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేనున్నానని మీకు తెలుసా తెలియదా.. ఏం తమాషా చేస్తున్నారా ఈ విషయంలో క్షమించేది లేదు. అంటూ అధికారులపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విరుచుకుపడ్డారు. అక్కడే ఉన్న మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారేను సముదాయించారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మూతబడిన రెండు బార్ల కేటాయింపు ఖరారు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన రెండు బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ తెలిపారు. లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు,





ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను ఉత్సవంలా నిర్వహించాలి

**- సిఐటియు కన్వీనర్ బండారు శరత్ బాబు**
**- కార్మిక అడ్డాల వద్ద మేడే కరపత్రాలను పంపిణీ చేసిన సిఐటియు**

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :
కార్మికుల పండుగ ఐనా మేడే ను ఒక ఉత్సవంలా అన్ని కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ మేడే కరపత్రాలను పట్టణంలోని కార్మిక కూడలి వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కోడ్ పేరుతో కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పాలకులు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మేడేను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని కోరారు. వేలాదిమంది



కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న హక్కులకు సూచికగా ప్రపంచ కార్మికుల ఐక్యతను తెలియజేస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం తో మేడే ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కార్మిక అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి, అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనలో అన్ని రంగాల కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కోర్ కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, అప్పారి రాము, అజయ్ కుమార్, గుమ్మడి నాగరాజు, జాకీర్ , గజ్జల సూర్యరాజు తదితరులు పాల్గొని కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## భూభారతి చట్టం భూములకు రక్షణ కవచం

### ఎమ్మెల్యే మట్ట రాఘమయి

### భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే రాగమయి దయానంద్

కల్లూరు ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):
భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు.లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్





అన్నారు.మంగళవారం కల్లూరు మదిర రోడ్డు లో ఉన్న డివిస్పీ ఫంక్షన్ హాల్ లో రైతులకు ఏర్పాటుచేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాగమయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు.పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారనీ,రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం చేసుకోవచ్చన్నారు.భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించిందని దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు,ఏనుగు సత్యం బాబు, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,పెద్దబోయిన శ్రీనివాసరావు,ఆళ్లకుంట నరసింహారావు,కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్,ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్,ఏవో రూప,సిడిపిఓ నిర్మలజ్యోతి,ఏపీఎం శ్రీనివాసరావు,కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా**

కొత్తగూడెం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :
మే 15 నుండి 18 వరకు తిరుపతి , ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని, ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని , 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం,కోడూరు నాగేష్, భూక్య గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు, షేక్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

టేకులపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను మండలంలోని తావుర్యాతండా గ్రామంలో మంగళవారం టేకులపల్లి పోలీసులు పట్టుకున్న తెలిపారు. ఎస్సైరాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి ముర్రేడు నుంచి మంగ్యతండా గ్రామానికి చెందిన బానోత్ నాగేష్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా తావుర్యతండా వద్ద పట్టుకొని ట్రాక్టర్ను సీజ్ చేసి వారి పైకేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# పార్టీ బలోపేతం కోసం కలసి కట్టుగా పని చేయాలి

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి )

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మారుతి హెూటల్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, ఆవేష్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు.నిత్యం జనంలో ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు.సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. మనస్పర్ధలు పక్కన బేట్టి పార్టీ కోసం కష్టపడాలన్నారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ,మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు, విట్టల్ రెడ్డి రేఖా నాయక్ నారాయణరావు పటేల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లు పడగల భూమన్న మాజీద్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపట్టింది..

## లక్షల కోట్ల విలువచేసే ఆస్తులు కలిగిన వక్ఫ్ బోర్డు ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ బ్యూరో , ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)

వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు.అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్



ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హెూటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు.2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు.2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అద్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు.వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని , దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హెూటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి , బోనాల మోహన్ ,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్ , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు బండి స్వామి, తమ్మణవేని మహేష్, గొల్లపల్లి మల్లేశం గౌడ్,సుద్దాల సతీష్,పుట్ట ఓంకార్,లెనిన్, సిరిసిల్ల నర్సయ్య, ఇజ్జగిరి హరీష్,వరుకోలు రాజయ్య,మల్లెతుల అశోక్, వినవంక అంజయ్య, కొత్తూరు శ్రీనివాస్ ,చిందం అంజి తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూభారతి' దోహదం -అందకూర్ అవగాహన సదస్సులో కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్29 ,( ప్రజాజ్యోతి ).



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలోని కుంటాల మండలంలో అందకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 01నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని భూభారతి పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినపుడే గ్రామ లెక్కల్లో మార్పులు ఆన్ లైన్ లో నమోదు కానున్నాయని వివరించారు. ఈ చట్టం అమలుతో వారసత్వ భూముల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళే

సత్తుపల్లి ఏప్రిల్29 ప్రజా జ్యోతి:

సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ వాడవాడలా మే డే ని నిర్వహించాలి అని స్థానిక సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం




మోరంపూడి పాండురంగారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ లు మాట్లాడుతూ, మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని,డివిజన్ వ్యాపితంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించాలని సిపిఎం సత్తుపల్లి డివిజన్ శ్రేణులకు పిలుపునిచ్చారు .ఈ పెట్టుబడిదారీ సమాజంలో కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక వేతనాలు సరిపోక,తాము చేస్తున్నటువంటి పనికి ఉద్యోగ భద్రత లేకపోవడంతో కార్మికుల హక్కులను కార్మికులు స్వతంత్రం నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఆధునీకరణ పేరుతో మార్చే ఆలోచనను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలనునాలుగు కోడలుగా విభజించి కార్మికుల పనిగంటలను ఎనిమిది నుండి 12 నుండి 14 గంటలు చేసేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ కుట్ర చేస్తుంది అన్నారు.అంతేకాకుండా కాశ్మీర్ పహల్గాం టూరిస్టులకు కనీస భద్రతన్ని కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పహల్గాం ఉగ్రదాడులు అత్యంత హేయమైన చర్య అని ఈ దాడులను సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సిపిఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం వేంసూర్ మండల కార్యదర్శి అరవపల్లి జగన్మోహన్రావు, సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి సిపిఎం నాయకులు రావుల రాజబాబు, సిపిఎం నాయకురాలు శీలం కరుణ, పాకలపాటి ఝూన్సీ, పుల్లయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ నుంచి హాస్టల్ కు వెళ్లే క్రమంలో బస్ పాయింట్ దగ్గర ఆగినప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు మృతి చెందడం పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న అమ్మాయిలు, చిన్న వయసులోనే ఇలా మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్తో ఫోన్లో మాట్లాడిన మంత్రి, మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని వారికి సూచించారు. ఇదే ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థినికి అవసరమైన వైద్య సాయం అందించాలని కలెక్టర్ను, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతి ప్రకటించారు. మరణించిన విద్యార్థినుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




# కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం

## మే 20 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

## సిఐటియు జాతీయ కోశాధికారి. ఎం సాయిబాబు

కొత్తగూడెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :

ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జాతీయ కోశాధికారి యం.సాయిబాబు పిలుపునిచ్చారు.కొత్తగూడెం లో సీఐటీయూ కార్యాలయం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్ అధ్యక్షతన జరిగిన ఇండస్ట్రీస్, పబ్లిక్ సెక్టార్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర




అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు. దేశం లో పెరుగుతున్న అసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి,బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు.2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు.ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని,మన దేశం లో కూడా విద్యుత్ ప్రవేతికరణ కి వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర,బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు,ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు.ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు.రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు,ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు.సామాజిక భద్రత అన్నా పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటి చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని,ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు.లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి,కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని,సమ్మె లకి ప్రేరేపించినా,సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలోశిక్షలుఉంటాయనిపొందుపరచారన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు.ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ మే 20 న జరగబోయే సమ్మె చరిత్ర సృష్టించాలని, కార్మిక హక్కులను రద్దు చేయాలని చూసే ఏ పాలకులైన కార్మికవర్గ పోరాటం ముందు తల వంచాల్సిందేనని మన ఐక్యత ద్వారా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్,సీఐటీయూ జిల్లా కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు గద్దల శ్రీను,నబీ,సహాయ కార్యదర్శులు వీరన్న, సత్య,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పబ్లిక్ సెక్టార్ నాయకులు పోతురాజు శ్రీనివాస్, ఉకే వెంకటేశ్వర్లు, భద్రయ్య, రాంబాబు, విజయగిరి శ్రీనివాసరావు, జి.రాజారావు వై.వెంకటేశ్వర్లు, గడల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిసిపిఎన్డిటి చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ : కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో "పి.సి.పి. ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి మీటింగ్ " ను కమిటీ చైర్మన్ డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలోనిర్వహించారు. సమావేశంలో ఆడపిల్లల నిష్పత్తి, బ్రూణ హత్యలు, స్కానింగ్ చేస్తున్న ప్రైవేట్, ప్రభుత్వ ఆసుత్రుత్రుల రిజిస్ట్రేషన్, రినివల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్, స్కానింగ్ చేస్తున్న డాక్టర్లు క్వాలిఫైడ్ అవునా, కాదా? ఫామ్ ఎఫ్, ఫామ్ జి ల వెరిఫికేషన్ లతో పాటు స్కానింగ్ ఎందుకు చేస్తున్నారు, ఎన్నిసార్లు చేస్తున్నారు అనే అంశాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లోను బ్రూణ హత్యలు జరగడానికి వీలు లేదని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేసే సెంటర్లను వెంటనే తగిన ఆధారాలతో సీజ్ చేస్తామని, ఎంతటివారైనా ఊరుకునేది లేదని, జిల్లాలో 0-5 వయస్సు గల ఆడపిల్లల నిష్పత్తి చాలా ఘోరంగా వుందని, ఆడ మగ ఇద్దరూ సమానమే నని, ఇద్దర్ని సమానంగా పెంచి పోషించి మంచిగా చదివించాలని, ఆడపిల్లలు సమాజంలో ప్రేమను పంచే దయామయులని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే సర్వం కోల్పోయినట్లే నని, ఆడపిల్లల్ని కాపాడే విషయంలో డాక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలని, మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టిన తల్లితండ్రులకు మంచి కౌన్సిలింగ్ ఇచ్చి రెండవకాన్పులో ఎవరు పుట్టినా మానసికంగా ఆందోళన చెందకుండా వారికి అవగాహన కల్పించాలని, గర్భంతో వున్న ప్రతి స్త్రీ ఆడపిల్లకు జన్మ నివ్వడం గర్వంగా భావించాలని, జిల్లాలో కలెక్టర్ ఆడపిల్ల పుడితే ' బంగారు తల్లి జన్మించిందని ' ఆ ఇంటికి కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి సంబరాలు చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని, లింగనిర్ధారణ చేస్తున్న, అబార్షన్లు చేస్తున్న సెంటర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి నిరంతరం నిఘా పెంచి చట్టం ద్వారా శిక్షలు పడేలా చేస్తామని, సేవ్ గర్ల్ చైల్డ్ స్లైడ్స్ ను సినిమా హాల్స్ లో ప్రదర్శించాలని, జిల్లాలో ప్రముఖ కూడళ్లలో సేవ్ గర్ల్ చైల్డ్ హెూర్డింగ్స్ ను ఏర్పాటు చేయాలనీ, మొబైల్ స్కానింగ్ సెంటర్లను జిల్లాలో నిషేధించామని, ఎవరైనా మొబైల్ స్కానింగ్ మెషిండ్లతో కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలనీ, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని, సమాజంలో ఆడపిల్లలు పుట్టడానికి, పెరగడానికి, చదువుకోడానికి, వారికి రక్షణ కల్పించడానికి ప్రభత్వం ఎన్నో



జాగ్రత్తలు తీసుకుంటున్నదని, అధికారులు ప్రజల భాగస్వామ్యం కోరుతున్నారని, గ్రామాల్లో ప్రథమ చికిత్స చేస్తున్నవారు పి.సి.పి.ఎన్.డి.టి. చట్టవ్యతిరేక పనులు చేసినట్లైతే కఠినంగా శిక్షించబడుతారని, ఆడపిల్లల శాతం పెరగడానికి అందరం ప్రతిజ్ఞ చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం అడ్వైజరి కమీటి చైర్మన్ డా. కళావతి బాయి తెలిపారు. సమావేశంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ, ప్రోగ్రాం అధికారి డా. సైదులు, గైనకాలజిస్ట్, హెచ్.ఓ.డి. డా. యామిని, జాగృతి ఎన్.జి.వో. ఇంచార్జి కుమిదిని, డెమో వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967